జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 11 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 215 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:04 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com


## నోబెల్ శాంతి పురస్కార ఎంపికలో లోపాలు

**రాజకీయ వివక్ష చూపారని వైట్‌హౌజ్ విమర్శలు**

వాషింగ్టన్,అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల నెరవేరలేదు. ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారానికి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనాను

మిగతా1 2లో..

## మైక్రోసాఫ్ట్ సలహాదారుగా రిషీ సునాక్

**బ్రిటన్ మాజీ ప్రధాని కొత్త అవతారం**

లండన్,అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): భారత సంతతికి చెందిన బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ తాజాగా మైక్రోసాఫ్ట్ సలహాదారుగా నియమితులయ్యారు. మైక్రోసాఫ్ట్‌తో పాటు ఏఐ సంస్థ ఆంత్రొపిక్‌కు కూడా ఆయన సలహాదారుగా

మిగతా 2లో..




ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారానికి వెనెజులాకు చెందిన మరియా కొరినా మచాడో ఎంపికయ్యారు. ఈ మేరకు స్వీడిష్ అకాడమీ ఓ ప్రకటన చేసింది. ప్రజాస్వామ్య హక్కుల కోసం ప్రజల తరపున పోరాటం చేసినందుకు ఆమెను ఈ అవార్డ్‌కు ఎంపిక చేసినట్లు తెలిపింది. వెనెజులా నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య దేశంగా మారేందుకు శాంతియుత పోరాటం చేశారని ప్రశంసించింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని, గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని తెలిపింది. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె, శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ కొనియాడింది.

# మరియా కొరీనాను వరించిన నోబెల్ శాంతి

## ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంతో పురస్కారం

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతి ఆశలు గల్లంతు
- నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం
- తమ పోరాటానికి దన్నుగా నిలబడ్డందుకు కృతజ్ఞతలు
- వెనిజులా నాయిక మరియా కొరీనా మచాడో



స్వీడన్,అక్టోబర్10(ప్రజాజ్యోతి): ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2025 మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ

మిగతా 2లో..

## ఆఫ్ఘన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

**తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ**



న్యూఢిల్లీ,అక్టోబర్10(ప్రజాజ్యోతి): అఫ్ఘాన్ భూభాగంలో ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యకలాపాలను అనుమతించబోమని తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆయన మీడియా సమావేశంలో పాక్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘానిస్థానీల ధైర్యసాహసాలకు పరీక్ష పెట్టొద్దని కూడా

మిగతా 12లో..

# హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ



## మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటీ సీఎం

## హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క

హైదరాబాద్,అక్టోబర్10(ప్రజాజ్యోతి): హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు

మిగతా 2లో..

## ఫిలిప్పిన్స్‌లో భారీ భూప్రకంపనలు

**సునామీ హెచ్చరికలు జారీ**

న్యూఢిల్లీ,అక్టోబర్10(ప్రజాజ్యోతి): ఫిలిప్పిన్స్‌లో భారీ భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భూ ప్రకంపనల తీవ్రత రిక్టార్ స్కేలుపై 7.4 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. శుక్రవారం ఉదయం ఫిలిప్పిన్స్ దేశంలోని

మిగతా 12లో..



## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

**రూ. 60కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల**

హైదరాబాద్,అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ

మిగతా 12లో..



## బీసీ రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

**బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని**

హైదరాబాద్, అక్టోబర్10(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్ల అంశంలో అసలు దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

మిగతా 12లో..

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్

- మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే
- జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం
- పార్టీ నేతల సమావేశంలో రామచందర్‌రావు



హైదరాబాద్,అక్టోబర్10(ప్రజాజ్యోతి): బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా

మిగతా 12లో..

# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్



**5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు**

**భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా**

హైదరాబాద్,అక్టోబర్10(ప్రజాజ్యోతి): హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం భారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను

మిగతా 12లో..

## డీజీపీ ఎదుట మావోయిస్టుల లొంగుబాటు

**ముగ్గురు కీలక నేతలు లొంగినట్లు వెల్లడి**

హైదరాబాద్, అక్టోబర్10(ప్రజాజ్యోతి): తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ

మిగతా 12లో..

# సంపాదకీయం

## శాంతికాముకులు ట్రంప్ లాగా ఉండరు!

ప్రపంచ ప్రజలు ఎవరు కూడా యుద్ధాలను కోరుకోవడం లేదు. ఘర్షణలను ఆహ్వానించడం లేదు. ప్రశాంతంగా బతకాలని కోరుకుంటున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదులు తప్ప మిగతా ప్రపంచమంతా ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో కేవలం ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసమే ట్రంప్ ప్రయత్నించడం వెర్రితనం తప్ప మరోటి కాదు. వాణిజ్య సుంకాలతో ప్రజలను అస్థిరంలోకి నెట్టిన ట్రంప్ ఎప్పటికీ శాంతి కాముకుడు కాదు. బలవంతంగా గాజా, హమాస్ మధ్య శాంతి కుదిరినా అది ట్రంప్ ఖాతాలో వేయలేం. తనను తాను శాంతిదూత అని చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కేవలం నోబెల్ ప్రైజ్ కోసమే విన్యాసాలు చేస్తున్నారు. యుద్ధాలే కాదు..ఆర్థిక యుద్ధాలు కూడా యుద్ధం కిందకే వస్తాయని ట్రంప్ తెలుసుకోవాలి. భారత్, పాక్ యుద్ధం సహా ఏడు యుద్ధాలు ఆపానని, ఈ ఏడాది తనకు నోబెల్ బహుమతి రావలని, లేదంటే అమెరికాను అవమానించినట్లేనని బెదిరింపులకు దిగుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే తనకు పీస్ ప్రైజ్ ఎందుకు దక్కదంటూ, తాను అన్ని విధాల అర్హుడినని ప్రకటిస్తూ వస్తున్నారు. ఈ ఏడాదికి నోబెల్ బహుమతుల ప్రకటన మొదలైన తర్వాత ట్రంప్ మరింత బలంగా డిమాండ్ వినిపించారు. గాజాలో శాంతికి అమెరికా ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయని, కాల్పుల విరమణకు సంతకాలు చేసిన తర్వాత నోబెల్ శాంతి బహుమతికి తన పేరు ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. పాక్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్‌ను శాంతి బహుమతికి నామినేట్ కూడా చేశాయి. అయితే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ బహుమతికి ట్రంప్ అసలు అర్హుడేనా అన్న చర్చ సర్వత్రా జరుగుతున్నది. ఎందుకంటే పాలస్తీనా దురాక్రమణకు ఇజ్రాయెల్‌ను ఎగదోస్తున్నదే అమెరికా కాబట్టి ప్రపంచ ప్రజలకు అనుమానాలు ఉన్నాయి.. ఇక రష్యాపై పోరుకు ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలు సరఫరా చేస్తున్నది కూడా అగ్రరాజ్యమే కావడం గమనార్హం. అదేవిధంగా అఫ్ఘానిస్థాన్‌లో తాము నిర్మించిన ఎయిర్ బేస్‌ను బలవంతంగానైనా ఆక్రమిస్తామని, కెనడా కూడా అమెరికా భూభాగమేనని, దానిని తమ దేశంలో మరో రాష్ట్రంగా గుర్తిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటనలు చేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే వాణిజ్య సుంకాలతో ప్రపంచానికి కంటిమీద కునుకు లేకుండా చేశారు. అలాగే వీసాల విషయంలోనూ, గ్రీన్ కార్డుల విషయంలోనూ నానా గడ్డీ కరుస్తున్నారు. అలాంట ప్పుడు ట్రంప్ శాంతిదూత ఎప్పటికీ కాలేడు. అయితే హమాస్, ఇజ్రాయిల్ ఒప్పందం వల్ల శాంతి నెలకొంటే ప్రపంచానికి అంతకన్నా కావాల్సింది ఏమీ లేదు. వేలాదిగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. అందుకే శాంతి ప్రణాళిక అమలుకు హమాస్, ఇజ్రాయిల్ చేసుకున్న ఒప్పందాన్ని భారత్‌సహా పలు ప్రపంచ దేశాలు స్వాగతించాయి. ఇయు, బ్రిటన్, కెనడా, బ్రిటన్, న్యూజిలాండ్, ఇరాన్, ఇటలీ, లెబనాన్, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా పలు దేశాలు ఈ ఒప్పందాన్ని స్వాగతిం చిన వాటిలో ఉన్నాయి. మారణకాండకు స్వస్తి చెప్పే చొరవను, కార్యాచరణను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని ఇరాన్ పేర్కొంది. గాజాలో శాంతి స్థాపనకు ఇదొక విశిష్ట అవకాశమని ఇటలీ ప్రధాని మెలొని వ్యాఖ్యానిం చారు. శాశ్వత కాల్పుల విరమణ దిశగా ఈ తొలి ఒప్పందం ముందడుగు అని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ స్పందిస్తూ రాజకీయ పరిష్కారానికి ఈ శాంతి ప్రణాళిక మార్గం వేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఒప్పందం కుదరడం ఆనందించదగ్గ విషయమే కానీ, ఈ ఒప్పందం అమలు ఎలా వుంటుందో చూడడమే చాలా కీలకమని రష్యా పేర్కొంది. ఈ ప్రయత్నాలకు కచ్చితంగా మద్దతిస్తామని క్రెమ్లిన్ తెలిపింది. తాజా పరిణామాలను సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వాగతిస్తూ న్యాయమైన, సమగ్రమైన శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నాయి. ఈ మేరకు సౌదీ, యుఎఇ విదేశాంగ శాఖలు ప్రకటనలు జారీ చేశాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతిస్తూ ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ, గాజా ప్రజానీకా నికి మూడు మాసాలకు సరిపడా ఆహార నిల్వలు తమ వద్ద వున్నాయని తెలిపింది. బందీల విడుదల, గాజా ప్రజలకు మానవతా సాయం పెంపు వంటి చర్యలు ఊరట కలిగిస్తాయని, దీర్ఘకాలిక శాంతికి దోహదపడ తాయని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం నెతన్యాహూ బలమైన నాయకత్వానికి అద్దం పట్టిందని కొనియాడారు. తన రాజకీయ అవసరాల కోసం, పదవిని కాపాడుకోవడం కోసం చిన్నారులు, మహిళలుసహా 70 వేల మందికిపైగా పాలస్తీనియన్లను బలిగొన్న ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును ప్రధాని మోడీ ప్రశంసించడం గమనార్హం. ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. గాజాలో కాల్పుల విరమణ జరపాలని, తన వద్ద బందీలుగా ఉన్న వారిని హమాస్ తక్షణమే విడుదల చేయాలని, నిరాటంకంగా మానవతా సాయాన్ని అందిం చాలని కోరుతూ ఈ ఏడాది ప్రారంభంలో ప్రతిపాదించిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితిలో మూడో వంతు సభ్యులు సమర్థించగా, భారత్ గైర్హాజరైంది. ప్రత్యక్ష చర్చల ద్వారానే శాంతి నెలకొంటుందని అభిప్రాయపడింది. ఇకపోతే ఇజ్రాయిల్, హమాస్ ఆమోదించిన శాంతి ప్రణాళిక తొలి దశలో భాగంగా హమాస్ 20 మంది బందీలను విడుదల చేస్తుంది. చనిపోయిన 27 మంది మృతదేహాలు కూడా అప్పగిస్తుంది. అటు ఇజ్రాయిల్ చెరలో ఉన్న రెండు వేల మంది పాలస్తీనా ఖైదీలు కూడా విడుదలవుతారు. ఇజ్రాయిల్ విడుదల చేయాల్సిన ఖైదీల జాబితాను ఇప్పటికే హమాస్ అందజేసింది. బలమైన, సుస్థిరమైన, దీర్ఘకాలిక శాంతి స్థాపన దిశలో తొలి చర్యగా ఇజ్రాయిల్ గాజా నుండి తన దళాలను ఉపసంహరించుకుంటుందన్నారు. మధ్యవర్తిత్వం నెరపిన ఖతార్, ఈజిప్ట్, టర్కీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్యం÷-ర కల్పించేందుకు కట్టుబడి వున్నామని హమాస్ పునరుద్ఘాటించింది. పాలస్తీనా వాసుల త్యాగాలు వృథా పోవని పేర్కొంది. మధ్యవర్తులకు, ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపింది. ఇది ఇజ్రాయిల్‌కు గొప్ప రోజని ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ వ్యాఖ్యానించారు. ఒప్పందం కుదరడంలో కీలక పాత్ర పోషించిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. గాజాలో శాంతి ఒప్పందం కుదిర్చేందుకు అమెరికా, ఖతార్, ఈజిప్ట్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వ ప్రయత్నాలను ఐక్యరాజ్య సమితి (యుఎన్ఒ) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కొనియాడారు. ఒప్పందాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఐక్యరాజ్య సమితి మద్దతు ఇస్తుందని, మానవతా సాయాన్ని పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. మొత్తంగా గాజాలో శాంతిని అందరూ కోరుకుంటున్నారు. గాజాను అడ్డం పెట్టుకుని ట్రంప్ మాత్రం నోబెల్ బహుమతి కోరుకుంటున్నారు.

# మరియా కొరీనాను వరించిన నోబెల్ శాంతి

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ



వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోను వరించింది. ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటానికి గాను ఆమెను ఈ బహుమతికి ఎంపిక చేశారు. నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా ఎంపిక కావడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ బహుమతిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ట్రంప్ అధ్యక్ష పీఠంపై ఎక్కిన నాటి నుంచి తహతహలాడిపోతున్నారు. ఆ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పీవోకేతోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేపట్టింది. కొన్ని గంటల తర్వాత ఈ దాడులు ఆగిపోయాయి. దీంతో ఈ దాడులు తన ఆదేశాలకు అనుగుణంగానే ఆగిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ వేదికల మీద నుంచి పలు సందర్భాల్లో ప్రపంచానికి చాటే ప్రయత్నాన్ని చేశారు. కానీ ట్రంప్ చేసిన ఈ తరహా వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తొసిపుచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా-హమాస్ యుద్ధవిరమణకు ఒత్తిడి తెచ్చారు. అయినా ఆశలు దక్కలేదు. ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతినిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అంకితం ఇస్తున్నట్లు వెనిజులా పోరాటయోధురాలు మరియా కొరీనా మచాడో ప్రకటించారు. ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ.. చివరకు వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోను ఈ పురస్కారం వరించింది. దీనిపై తాజాగా మచాడో తన సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ.. ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ పురస్కారాన్ని వెనెజువెలా ప్రజలతోపాటు తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తోన్న డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నానని చెప్పారు. వెనెజువెలా ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించడం మా పోరాటం ముగింపునకు ఊతమిస్తుంది. స్వేచ్ఛ పొందేందుకు దోహదపడుతుంది. విజయానికి దగ్గరలో ఉన్నాం. గతంలో లేనంతగా అధ్యక్షుడు ట్రంప్, అమెరికా, లాటిన్ అమెరికా ప్రజలపై ఆధారపడతాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు ప్రధాన మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్ణయాత్మక మద్దతు ఇస్తున్న అధ్యక్షుడు ట్రంప్‌నకు అంకితం చేస్తున్నా అని మరియా పేర్కొన్నారు. అంతకుముందు నార్వే నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టియన్ బ్రెగ్ హార్ప్‌క్వెన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శాంతి పురస్కారాన్ని ఇవ్వనున్న విషయాన్ని ఆమెకు ముందుగానే తెలియజేశారు. నాకు ఈ పురస్కారం రావడం నమ్మలేకపోతున్నా. మాటలు రావట్లేదు. వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు. మేము సాధించాల్సింది ఇంకా ఎంతో ఉంది. ఇందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. తప్పకుండా విజయం సాధిస్తాం. ఇదో ఉద్యమం అని మీరు అర్థం చేసుకున్నారని భావిస్తున్నా. అయితే, ఇది నా ఒక్కరి గెలుపు కాదు. వ్యక్తిగతంగా నేను దీనికి అర్హురాలిని కాదని అనుకుంటున్నా. ఇది సమాజం మొత్తం సాధించిన విజయం. మా ప్రజలకు లభించిన అతిపెద్ద గుర్తింపు అని మరియా కొరీనా పేర్కొన్నారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మరియా కొరీనాకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో ఆమె ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని పేర్కొంది.

# బిహార్ ఎన్నికల మొదటి దశ షురూ..

### నామినేషన్ పత్రాల దాఖలు ప్రారంభం
### తొలి రోజే లాలూ ప్రసాద్ నామినేషన్

సరన్, అక్టోబర్10(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ- నామినేషన్ పత్రాల దాఖలు శుక్రవారం ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. అక్టోబర్ 17 వరకు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని స్పష్టం చేశారు. ఆ తరువాతి రోజు నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 20 చివరి తేదీ అని తెలిపారు. అయితే మొదటి రోజు లాలూ ప్రసాద్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. అయితే ఈయన ఆర్‌జేడీ అధినేత మాత్రం కాదు. 45 ఏళ్ల లాలూ ప్రసాద్ యాదవ్ సరన్ జిల్లాలోని జాడో రహీంపూర్ గ్రామస్థుడు. ఆయన శుక్రవారం మర్హౌహ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నా, ఆయన విజయం సాధించింది మాత్రం చాలా తక్కువ కావడం గమనార్హం. బిహార్‌లో 121 స్థానాలకుగాను నవంబర్ 6న మొదటి రౌండ్ ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్ ప్రకారం, పట్నా, దర్భంగా, మాధేపురా, సహర్సా, ముజఫర్‌పూర్, గోపాల్‌గంజ్, సివాన్, సరన్, వైశాలి, సమస్తిపూర్, బెగుసరాయ్, అఖిసరాయ్, ముంగేర్, షేక్‌పురా, నలంద, బక్సర్, భోజ్‌పూర్ జిల్లాల్లో ఈ మొదటి దశ ఎన్నికలు జరుగుతాయి. బిహార్‌లో ఈసారి కేవలం 2 దశల్లో పోలింగ్ పూర్తి చేయాలని ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. కనుక రెండో దశ పోలింగ్‌ను నవంబర్ 11న మొత్తం 122 స్థానాలకుగాను నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు. ప్రస్తుతం బిహార్‌లో పాలక ఎన్‌డీఏ, ప్రధాన ప్రతిపక్షం మహాగట్బంధన్‌లు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. అయితే ఈ రెండు కూటములు ఇప్పటి వరకు తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించలేదు. ఎందుకంటే సీట్ల పంపకాలపై విభేదాలతో ఈ రెండు కూటములు సతమతమవుతున్నాయి. ముఖ్యంగా చిన్న చిన్న పార్టీలు తమకు ఎక్కువ సీట్లు కావాలని పట్టుపడుతున్నాయి. అయితే ఈ విషయంలో ప్రశాంత్ కిశోర్ కాస్త ముందున్నారు. ఆయనకు చెందిన జన సురాజ్ పార్టీ గురువారం తమ 51 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ప్రస్తుతం ఎన్‌డీఏ కూటమిలో సీట్ల పంపకంపై విభేదాలు కొనసాగుతున్నాయి. దీనిని ఓ కొలిక్కి తెచ్చేందుకు బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శుక్రవారం పట్నాకు వెళ్లి, పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం కానున్నారని, ఎన్‌డీఏ సీట్ల పంపకం ఒకటి లేదా రెండు రోజుల్లో ఖరారు అయ్యే అవకాసం ఉందని బీజేపీ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఎన్‌డీఏ కూటమిలోని జేడీ(యూ) త్వరలో తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించనుంది. ఎన్‌డీఏ వర్గాల సమాచారం ప్రకారం, జేడీ(యూ) 102 స్థానాల్లో, బీజేపీ 101 స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉంది. అయితే గతంలో 20-22 స్థానాలతో సరిపెట్టుకున్న కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) ఇప్పుడు 45 అసెంబ్లీ సీట్లు అడుగుతోందని ఎన్‌డీఏ వర్గాలు తెలిపాయి. ఇక ప్రతిపక్ష కూటమిలో ఆర్‌జేడీ 135-140 సీట్లలో పోటీ చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు మహాగట్బంధన్‌లోని ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ ఈసారి 70 సీట్లు కావాలని డిమాండ్ చేస్తోంది. కానీ ఆ పార్టీకి కేవలం 50-52 సీట్లను ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు పార్టీ అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడానికి, పార్టీ సీనియర్ నాయకులు ఈ రోజు పట్నాలో సమావేశం నిర్వహించనున్నారని ఆర్‌జేడీ వర్గాలు తెలిపాయి. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీ చేసి కేవలం 19 సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది. ఇక మహాగట్బంధన్‌లోని మరో పెద్దపార్టీ అయిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) లిబరేషన్ కూడా తమకు 20-25 సీట్లు ఆఫర్ చేయడంపై అసంతృప్తిగా ఉంది. ఎందుకంటే, ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేసిన 19 సీట్లలో 12 సీట్లు గెలుచుకుంది. అందుకే ఈసారి సీపీఐ (ఎంఎల్) 40 సీట్లు డిమాండ్ చేస్తోందని సమాచారం. భారతదేశంలో విచారణలో ఉన్న ఖైదీలకు ఓటు హక్కు పునరుద్ధరించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాఖ్యం దాఖలైంది. కేంద్రం, ఎన్నికల కమిషన్ తమ స్పందన తెలపాలని సుప్రీంకోర్టు శుక్రవారం కోరింది. భారతదేశంలో ఉన్న జైళ్లలో దాదాపు 4.5 లక్షల మంది విచారణలో ఉన్న ఖైదీలు ఉన్నారు. వీరికి ఓటు హక్కు కల్పించాలని పంజాబ్‌లోని పాటియాలాకు చెందిన సునీతా శర్మ సుప్రీంకోర్టులో పిల్ వేశారు. ఎన్నికల నేరాలు, అవినీతి పాల్పడని ఖైదీలు వారి ఓటు హక్కును ఏకపక్షంగా కోల్పోకుండా చూడాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 62(5) ప్రకారం, ఖైదీలకు ఓటు హక్కు నిషేధించడం రాజ్యాంగ విరుద్ధమని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు.

## నోబెల్ శాంతి పురస్కార ఎంపికలో లోపాలు

మొదటిపేజీ తరువాయి..

ఎంపిక చేసినట్లు శుక్రవారం అకాడమీ ప్రకటించింది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం స్పందించింది. ఈ పురస్కార విజేత ఎంపికలో రాజకీయ వివక్ష చూపించారని విమర్శించింది. తాజా పరిణామాలపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చుయెంగ్ మాట్లాడారు. 'నోబెల్ కమిటీ మరోసారి శాంతి స్థాపన కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యమిచ్చింది. ప్రపంచ శాంతి కోసం నిజమైన నిబద్ధత చూపించిన వారిని పక్కనబెట్టి రాజకీయ వివక్షను ప్రదర్శించింది. అయినప్పటికీ అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలను ఆపేందుకు తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటారు. శాంతి ఒప్పందాల తో ప్రాణాలు నిలబెడుతారు. ఆయన మానవతావాది. తన సంకల్ప శక్తితో పర్వతాలను కదిలించే ఆయనలాంటి వ్యక్తి మరొకరు ఉండరని చుయెంగ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అటు ట్రంప్‌నకు మద్దతిచ్చే 'మాగా వాయిస్' కూడా తన ఎక్స్ ఖాతాలో దీనిపై స్పందించింది. నోబెల్ శాంతి బహుమతి ఓ జోక్‌గా మారింది. తెలివి ఉన్నవారు ఎవరైనా ట్రంప్‌నకే నోబెల్ రావాల్సిందని అనుకుంటారని విమర్శలు గుప్పించింది. ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కల ఈనాటిది కాదు. గతంలోనూ చాలా సార్లు ఆయన తన ఆకాంక్షను బయటపెట్టారు. అయిత, రెండోదఫా అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు నోబెల్ వచ్చి తీరాల్సిందే అన్న స్థాయిలో ప్రచారం చేసుకున్నారు. ఎన్నో యుద్ధాలను ఆపానని, ప్రపంచ శాంతిని కోరుకుంటున్న తనకు ఇచ్చి తీరాల్సిందేనంటూ బహిరంగ ప్రకటనలు ఇచ్చారు. తాను ఎన్ని మంచి పనులు చేసినా.. నోబెల్ మాత్రం ఇవ్వరంటూ ఓ సందర్భంలో అక్కసు కూడా వెళ్లగక్కారు. అయితే, ట్రంప్ మాటలను నోబెల్ అకాడమీ పరిగణనలోకి తీసుకోలేదు.

## మైక్రోసాఫ్ట్ సలహాదారుగా రిషీ సునాక్

మొదటిపేజీ తరువాయి..

వ్యవహరించనున్నారు. ఏఐ రంగంలో రెండు సంస్థలకు మార్గనిర్దేశనం చేసినందుకు గానూ పారితోషికం కూడా తీసుకోనున్నారు. బ్రిటన్ ప్రధాని బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత.. టెక్ రంగంవైపు రిషి సునాక్ మళ్లడం ఇదే తొలిసారి. ఇక రిషి సునాక్ నియామకానికి బ్రిటన్‌కు చెందిన అడ్వైజరీ కమిటీ ఆన్ బిజినెస్ అపాయింట్‌మెంట్స్ (ఏసీఓబీఏ) అనుమతించింది. బ్రిటన్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన 2023లో ఏఐ భద్రతకు సంబంధించి గ్లోబల్ సమావేశాన్ని నిర్వహించారు. ఇక బ్రిటన్ ప్రధానిగా సేవలందించినందుకు రిషి సునాక్ విధులకు సంబంధించి ఏసీఓబీఏ పలు నిబంధనలు విధించింది. వీటి ప్రకారం, ఆయన మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్ తరఫున బ్రిటన్ ప్రభుత్వంతో చర్చలు, లాబీయింగ్ వంటివి చేయకూడదు. బ్రిటన్ ప్రధానిగా చేసిన సమయంలో తనకు తెలిసిన కీలక సమాచారాన్ని ప్రస్తుత విధుల్లో వినియోగించకూడదు. బ్రిటన్ ప్రభుత్వ పరిధిలోని మైక్రోసాఫ్ట్ లేదా ఆంత్రోపిక్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదు. బ్రిటన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహించిన వారు ప్రైవేటు రంగంలోకి ప్రవేశించినప్పుడు ఎలాంటి చిక్కులు రాకుండా ప్రభుత్వం ఈ నిబంధనలను రూపొందించింది.

## కళ్లు చెదిరేలా రిటైర్డ్ ఇంజనీర్ ఆస్తులు

భోపాల్,అక్టోబర్10(ప్రజాజ్యోతి): మధ్యప్రదేశ్‌లో పదవీ విరమణ పొందిన ఓ ప్రభుత్వ ఇంజనీర్ సంపద చూసి అధికారులే అవాక్కయ్యారు. లోకాయుక్త అధికారులు ఆయన ఇళ్లల్లో సోదాలకు వెళ్లగా.. నోట్ల కట్టలు, కిలోల కొద్దీ బంగారం, వెండి లభించాయి. ఇక ఆయన ఫామ్‌హౌస్‌లో దొరికిన 17 టన్నుల తేనెను చూసి వారు ఆశ్చర్యపోయారు. భోపాల్‌లో ప్రజా పనుల విభాగంలో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసి రిటైర్ అయిన జీపీ మెహ్రా లగ్జరీ లైఫ్‌స్టైల్ చూసి అతా ముక్కున వేసేసుకున్నారు. ఓ అప్రకటిత ఆస్తుల వ్యవహారంలో తీగ లాగితే.. మెహ్రా బండారం బయటపడిందని ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దర్యాప్తు చేస్తుండగా జీపీ మెహ్రా పేరు వినిపించింది. దీంతో అధికారులు ఆయనపై దృష్టిసారించారు. ఈ క్రమంలోనే భోపాల్, నర్మదాపురంలోని మెహ్రా నివాసాల్లో లోకాయుక్త అధికారులు తనిఖీలు చేపట్టారు. నలుగురు డీఎస్పీ ర్యాంక్ అధికారుల నేతృత్వంలో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. మణిపురంలోని మెహ్రా నివాసంలో అధికారులు 8.79లక్షల నగదు, రూ. 50లక్షల విలువ చేసే ఆభరణాలు, రూ. 56లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను గుర్తించారు. ఇక, దనా పానీలో మెహ్రాకు ఓ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఉంది. అందులో అధికారులు తనిఖీలు చేయగా.. భారీగా నోట్ల కట్టలు, రూ. 3 కోట్ల విలువ చేసే రూ. 2.6 కిలోల బంగారం, 5.5 కిలోల వెండిని గుర్తించినట్లు సదరు కథనం పేర్కొంది. నర్మదాపురంలో మెహ్రాకు చెందిన ఫామ్‌హౌస్‌కు వెళ్లగా కళ్లుచెదిరే ఆయన విలాసాలు చూసి అధికారులు కంగుతిన్నారు. ప్రైవేటు సామ్రాజ్యాన్ని తలపించేలా ఆ వ్యవసాయ క్షేత్రంలో 32 అధునాతన కాటేజీలు నిర్మాణ దశలో ఉన్నాయి. మరో ఏడు కాటేజీలను పూర్తిచేశారు. మధ్యలో చెరువు, గోశాల, ఆలయం, నాలుగు లగ్జరీ కార్లు కన్పించాయి. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఆయన ఫామ్‌హౌస్ నుంచి 17 టన్నుల తేనెను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

మొదటిపేజీ తరువాయి..

రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ. 177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయిం పులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ. 4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య,



వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు.

## నేడు ఉదయం 9 నుంచి 12 దాకా విద్యుత్ సరఫరాలో అంతరాయం

**విద్యుత్ అధికారి రామ్ సింగ్ వెల్లడి**



**ఖానాపూర్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ 33 / 11 కేవీ ఎస్ఎస్ మరమ్మత్తుల కోసం ప్రతి నెల రెండవ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ పడు తుందని విద్యుత్ అధికారి రామ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు 33/11 ఖానాపూర్, సుర్జాపూర్, కడం, లింగాపూర్, బెల్లల్ గ్రామాలలో నెలవారి మరమ్మత్తుల కొరకు, 33కెవి కడెం, ఖానాపూర్ ఫీడర్ పైన చెట్ల కొమ్మలను తొలగించుటకు విద్యుత్ లైన్లో ఉన్న మరమ్మతులను సరి చేయుట కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయబడు తుంది అన్నారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలన్నిటికీ విద్యుత్ అంతరాయం ఉంటుంది,కనక విద్యుత్ వినియోగదారులు రైతులు ఈ అసౌకర్యాన్ని చింతిస్తూ విద్యుత్ శాఖకు సహకరించలని కోరారు రైతులకు ముఖ్య గమనిక త్రీఫేస్ కరెంటు అంతరాయమును (పోయిన కరెంటు మూడు గంటలు) రాత్రి సమయంలో ఇవ్వడం జరుగుతుందని విద్యుత్ అధికారి ఏం రాంసింగ్ వివరించారు విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్టు విజ్ఞప్తి చేశారు.

## బాసర ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నిర్మల్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని బాసర మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం నూతనంగా ఎన్నుకున్నారు. టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్ ల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. కాగా ప్రెస్ క్లబ్ మండల గౌరవ అధ్యక్షులుగా ఎండల సంతోష్ రావు, అధ్యక్షులుగా నర్సూరి భీమ్రావు, ప్రధాన కార్యదర్శిగా అబ్బువార్ గౌతం, కోశాధికారిగా బండారి ఆనంద్, సలహాదారులుగా హనుమంతరావు, నర్సూరి ధర్మారావు లను ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులుగా బలగం రాములు, సుధాకర్ రావు, దావు సంతోష్, జాదవ్ సంజీవ్, జాదుల్ల ప్రకాష్, పసుపుల నాగేష్, బలగం పవన్ కుమార్, పింప్లే రామేశ్వర్ లను ఎన్నుకున్నారు. అనంతరం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ లు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురితం చేయాలని సూచించారు. అనంతరం అమ్మవారి దర్శనాన్ని చేసుకొని, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## నేడు విద్యుత్ అంతరాయం

**కాసిపేట అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** కాసిపేట మండలం లోనీ అన్ని గ్రామాలకు నేడు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది అని విద్యుత్ అధికారులు తెలిపారు కొండాపూర్ సబ్ స్టేషన్ వద్ద 33/11 కేవీ మరమత్తులు చేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు అందరు సహకరించాలని మండల విద్యుత్ అధికారులు కోరారు.

## సింగరేణి కార్మికులకు 25 లక్షల గ్రాట్యుటిని వర్తింపచేయాలి

**- హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్**



**మంచిర్యాల, 10, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్మికులకు 25 లక్షల గ్రాట్యూటీ వర్తించేలా సర్క్యులర్ ను జారీ చేయాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. పది సంవత్సరాల వేతన ఒప్పందం తో ఉన్న పరిశ్రమల కార్మికుల కరువు భత్యం (వీడిఏ/డిఎ) 51 శాతం పెరిగిందని, దాని ప్రకారము ఉద్యోగులకు 20 లక్షల గ్రాట్యూటీ వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా బొగ్గు గని కార్మికులకు కూడా 10 సంవత్సరాల్లో 50 శాతం పెరిగిందని, పది సంవత్సరాల వెనక నుంచి లెక్కలు తీస్తే బొగ్గు గని కార్మికులు కూడా 25 లక్షల గ్రాట్యుటీకి అరులు అవుతారని తెలిపారు . కావున కోల్ ఇండియా లిమిటెడ్, హెచ్ఎంఎస్, సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆ లెక్కన లెక్క కట్టి బొగ్గు పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు కూడా 25 లక్షల గ్రాట్యూటీని వర్తింపచేయాలని, దానికిగాను త్వరగా సర్క్యులర్ ను విడుదల చేయాలని రియాజ్ అహ్మద్ కోరారు.

## నేడు మంచిర్యాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మంచిర్యాల, 10, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు. మంచిర్యాల ఎసిసి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయము 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. జాఫర్ నగర్. హైటెక్ సిటీ 2 న్యూ వెంచర్, జన్మభూమి నగర్. ఇందిరానగర్. మార్కెట్ ఏరియా. హైటెక్ సిటీ. శ్రీనివాస గార్డెన్. వడ్డెర కాలనీ. లక్ష్మీ నగర్. గౌతమి నగర్. ఇస్లాంపూర. ఎసిసి, రాళ్లపేట, సావిత్రి నగర్, గొల్లవాడల తోపాటు పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరపరాకు అంతరాయం కలుగుతున్నందుకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

## స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా బీసీలకు రావాల్సిన హక్కులు రావడం లేదు

**- బీసీ నాయకులు నరెడ్ల శ్రీనివాస్, వడ్డేపల్లి మనోహర్ - బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ..**
**- మంచిర్యాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తా రోకో**





**మంచిర్యాల, 10, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా కూడా బీసీలకు రావాల్సిన హక్కులు రాకుండా పోవడం వల్ల బీసీలు వెనుకపాటుకు గురవుతున్నారని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్ లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు . బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం బిసి లు మంచిర్యాలలో రాంనగర్ ఓవర్ బ్రిడ్జి వద్ద తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ సమాజ్, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ సందర్భాన్ని ఉద్దేశించి. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్ లు మాట్లాడుతూ, ఈ రాష్ట్రము లో అనేక రకమైన బీసీ ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని బీసీ ప్రజలందరికీ హామీ ఇచ్చి ఈ మేరకు ఈ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను తీసుకొని రావడం జరిగిందన్నారు . అందులో భాగంగా స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందు పోతున్న తరుణంలో అగ్రవర్ణా లైలా రెడ్డిలు ఈ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు . గురువారం హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ను ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఆపడం జరిగిందని ఈ తీర్పు బీసీ మెజార్టీ ప్రజల మనోభాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇప్పటికైనా మెజారిటీ ప్రజలైన బీసీలకు అనుకూలంగా వ్యవహరించి బీసీలకు దక్కాల్సిన విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు .. అదేవిధంగా కాంగ్రెస్ , టిఆర్ఎస్, బిజెపి పార్టీల లో ఉన్న బీసీ నాయకులందరూ ఒక్క తాటిపై వచ్చి బీసీ ప్రజలకు రావాల్సిన రిజర్వేషన్లు సాధించడంలో ముందు ఉండాలని, లేనిపక్షంలో బీసీ ప్రజల ముందు మిమ్ములను దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా హైకోర్టు కు అన్ని రాజకీయ పార్టీలను బీసీ రిజర్వేషన్ల పైన తమ అభిప్రాయాలు చెప్పాలని డిమాండ్ చేశారు . ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని బీసీ సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని బీసీల రిజర్వేషన్ల ను 9 షెడ్యూల్లో పెట్టడం కోసం కేంద్రం పైన ఒత్తిడి తీసుకొని రావాల్సిందిగా సూచించారు. కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీల ప్రజల మనోభాలతో చెలగాటం ఆడితే రాబోవు కాలంలో రాష్ట్రాన్ని స్తంభింప చేయడం జరుగుతుందని, అగ్రవర్ణాలు కూడా బీసీలకు రావాల్సిన హక్కులకు అడ్డుపడితే తెలంగాణలో అగ్రవర్ణ ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఓట్లతో బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

మంచిర్యాల జిల్లాలో బీసీలకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రాంనగర్ ఓవర్ బ్రిడ్జి వద్ద రాస్తరోకో, ధర్నాను నిర్వహించారు .దాంతో ఒకవైపు గోదావరి ఖని, చెన్నూర్ వైపు అలాగే మరోవైపు మంచిర్యాల లోపలికి, బెల్లంపల్లి, లక్షెట్టి పేటల వైపు వెళ్ళే బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహ నాలు రెండువైపులా కిలోమీటర్ మేర నిలిచిపోయాయి. పేషంట్లను తీసుకు వెళ్ళే అంబులెన్స్ వాహనాలకు మాత్రం దారి వదిలారు. పోలీసు అధికారులు ఈ సందర్భంగా వారికి నచ్చ చెప్పి పంపించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కర్నే శ్రీధర్, ఏదునూరి రమేష్, విద్యార్థి ఉద్యమ నాయకుడు చేరాల వంశీ, రాళ్ల బండి రాజన్న, బొలిశెట్టి లక్ష్మణ్, గరిగే చేరాలు, వైద్య భాస్కర్, వైద్య రవి, కట్కోజుల రమణాచారి, కంటి రవీందర్, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంపై నిరసనల వెల్లువ



**అదిలాబాద్ టౌన్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే విధించడం పట్ల మరియు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల అవలంబిస్తున్న కపట రాజకీయానికి నిరసనగా స్థానిక ఆదిలాబాద్ కలెక్టరేట్ ముందర శుక్రవారం ప్రజా సంఘాల సమావేశంలో భాగంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదిలాబాద్ జిల్లా నాయకులు తాళ్ళ రవిందర్ మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు బీసీ రిజర్వేషన్స్ పై స్టే విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అలాగే కాంగ్రెస్ పార్టీ నీ కూడా తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రాజకియంగా బీసీలను వాడుకోడానికి తప్ప బీసీలపై నిజమైన చిత్తశుద్ధి లేదని దానికి ఉదాహరనే బీసీ లకు 42% రిజర్వేషన్ కొరకు ఇచ్చిన ఈ %స్త్రం.ఖఇ.శ్రీళి% 9. ఈ %స్త్రం%ని కాంగ్రెస్ ప్రభుత్వం మే జారి చేసి మల్లి ఈ %స్త్రం% చెల్లదని మీ అనుచరుల తోనే కోర్టులో పిటిషన్ వేయించి దానిమీద స్టే విధిస్తుంది. ఈ విషయాన్ని గమనిస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ లపై ఎటువంటి చిత్త శుద్ధి లేదని క్లియర్ గా తెలుస్తుంది. కాబట్టి బీసీల పట్ల కపట ప్రేమను ఆవలంబిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బీసీలకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలి అని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికయినా మన బీసీలందరూ పార్టీలకి అతీతంగా ఏకం కావాలనీ. అలాగే ఈ అగ్రవర్ణాల పార్టీలు మన బీసీలను రాజకీయానికి వాడుకోవడానికే తప్ప , తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రేమతో ఎవరు కూడా ఓటు వేయలేదు అని గుర్తుంచుకోవాలని అన్నారు. మరియు ఇకనైనా రానున్న రోజుల్లో అన్ని ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున అవకాశం ఉన్న ప్రతి చోట్లలో పోటీలో అభ్యర్థులను నిల్పోబెట్టి గెలిపించుకొని తీరుతాం అని ఆయన ఘంటాపథంగా శపథం చేసారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ నాది కాదు బిల్లు నేను ఎలా కట్టేది..

**- ఒక బుగ్గ ఒక ఫ్యాన్ కు 9000 బిల్లు.. - వృద్ధురాలు వద్ద.**
**- 5000 వసూలు చేసిన విద్యుత్ అధికారులు..- లబోదిబోమంటున్న వృద్ధురాలు**



**జన్నారం, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం లోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన దుర్గం; బుచ్చమ్మ అనే వృద్ధురాలికి; విద్యుత్ అధికారులు మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన దండ వేణి విజయ్ పేరునగల విద్యుత్ మీటర్ (16224191) మీటరు బిగించారు.ఆ వృద్ధురాలికి; మీటర్ ఎవరి పేరు మీద ఉందో ఎంత బిల్లు వస్తుందో ఏమీ తెలియదు.. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించడంతో, ఆ వృద్ధురాలు తనకు ఉచిత విద్యుత్ వస్తుందని ఇప్పటివరకు ఎలాంటి బిల్లు కట్టలేదు. కానీ విద్యుత్ అధికారులు బుచ్చమ్మ పేరు మీద 9 వేల రూపాయల విద్యుత్ బిల్లు ఉందని తప్పకుండా కట్టాలని ఆమెను నానా హింసలు పెట్టారు. నువ్వు విద్యుత్ వాడుకుంటలేవా, ఫ్యాన్ కింద పడుకుంటలేవా, ఎందుకు కట్టవు, కట్టకపోతే ఇంట్లో నుంచి వెళ్లగొడతాం ఇంటికి తాళాలు వేస్తామని బెదిరించడంతో వృద్ధురాలు భయపడి వేరే వారి దగ్గర నుంచి 5000 రూపాయలు అప్పు తీసుకువచ్చి విద్యుత్ అధికారులకు చెల్లించింది. ఈ విషయం పై గ్రామ యువ నాయకుడైన వాసాల నరేష్‌కు ఆ వృద్ధురాలు తెలపడంతో జరిగిన సంఘటన మొత్తం వెలుగులోకి వచ్చింది. విద్యుత్ మీటరు తన పేరు మీద లేకున్నా గాని తనకు విద్యుత్ బిల్లు 9000 రావడం ఏంటని విద్యుత్ అధికారులను బుచ్చమ్మ ప్రశ్నించింది. దీనిపై విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఇది జరిగిందని తను అంత బిల్లు కట్టలేదని; తన కట్టిన 5000 తనకు వాపస్ ఇవ్వాలని బుచ్చమ్మ డిమాండ్ చేసింది. తనకు కొత్త విద్యుత్ మీటర్ బిగించాలని విద్యుత్ అధికారులను కోరింది. విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే తనకు న్యాయం చేయకపోతే దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపింది.

## సింగరేణిలో నిలుపుదల చేసిన నియామక పత్రాలను, బదిలీలను పూర్తి చేయాలి

**టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి**



**మంచిర్యాల, 10, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణిలో స్థానిక సంస్థల ఎన్నికల సాకుతో యాజమాన్యం నిలుపుదల చేసిన డిపెండెంట్‌ల నియామక పత్రాలను మరియు బదిలీలను సింగరేణి వ్యాప్తంగా వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో సంఘం సమావేశంలో అయన మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం స్థానిక సంస్థల ఎన్నికల నియమావళిని అడ్డం పెట్టుకొని సింగరేణి వ్యాప్తంగా డిపెండెంట్ ఉద్యోగ వారసులు 373 మంది మెడికల్ ఫిట్ అయిపోయి నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్నారని కావున వీరికి తక్షణమే నియామక పత్రాలను ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈ ఎన్నికల నియమావళిని అడ్డం పెట్టుకొని గతంలో జరిగిన మెడికల్ బోర్డులలో రివ్యూకు పంపిన ఉద్యోగస్తులకు మెడికల్ బోర్డు నిర్వహించాలని రెగ్యులర్ మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని, ఇంటర్నల్, ఎక్స్టర్నల్ మెడికల్ ఫిట్ అయిన అభ్యర్థులకు తక్షణమే నియామక పత్రాలను ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, మాజీ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ , కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, ఎండి లాల తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వేతనాలు చెల్లించాలి

**- రాష్ట్ర వైద్య ఉద్యోగుల ఉప ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి**
**- ప్రభుత్వ ఆసుపత్రి ముందు వైద్య ఉద్యోగుల మౌన దీక్ష**



**ఖానాపూర్ అక్టోబర్ 10(ప్రజాజ్యోతి) :** వైద్య విధాన పరిషత్ ద్వారా ఎంపికైన వైద్య ఉద్యోగులు డాక్టర్స్ నర్సులు ఇతర సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘ ఉప ప్రధాన కార్యదర్శి కుమారం శ్రీనివాసచారి డిమాండ్ చేశారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి (సి హెచ్ సి) ముందు శుక్రవారం మౌన దీక్ష చేశారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు కార్యక్రమం చేపట్టినట్లు శ్రీనివాసాచారి అన్నారు. గత అనేక సంవత్సరాలుగా వేతనాలు సరైన సమయంలో రావడం లేదని, ఒకటవ తేదీన కాకుండా ప్రతినెల ఒకటి రెండు వారాలు మించి రావడం తమకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని సిబ్బంది ఆవేదన చెందారు అహర్నిశలు వైద్య వృత్తిలో సమయం సందర్భం లేకుండా కృషి చేస్తున్న తమ వేతనాలు మాత్రం సక్రమంగా చెల్లించకపోవడం బాధాకరం అన్నారు ఇప్పటినుండి అయినా ప్రతి నెల ఒకటవ తేదీననే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంశీ మాధవ్ సాయి కృష్ణ సుధీర్ శైలజ మమత ఉపేంద్ర కల్కి దివ్య తో పాటు నర్సింగ్ గ్రేడ్ వన్ శ్రీమతి నెరి మనీ స్వరూప శబ్నం సిస్టర్స్ మమత సుజాత కిరణ్ మయి భాగ్యలక్ష్మి కావేరి వెంకటమ్మ షఫీనా తదితరులు పాల్గొన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు ఒకటవ తేదీన చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సంబంధిత మంత్రితోపాటు ఉన్నతాధికారులను ఉద్యోగ సంఘ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి కోరారు.

## మహారాష్ట్ర కొటోడలో వైభవంగా బతుకమ్మ నిమజ్జనం...





**అదిలాబాద్ టౌన్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా సరిహద్దుకు ఆనుకొని ఉన్న మహారాష్ట్ర లోని చంద్రపూర్ జిల్లా కోర్పణ మండలం కొటోడ గ్రామంలో గురువారం సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ నిమజ్జనం చేశారు. మహా రాష్ట్ర అయిన మన తెలుగువారు ఉన్నందున తెలుగు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మల వేడుకలను జరుపుకున్నారు. మహిళలు చిన్నారులు పూలను సేకరించి బతుకమ్మను అందంగా తీర్చిదిద్దారు. డప్పులు, మేళ తాళాల మధ్య బతుకమ్మలను చేతబట్టి లయబద్ధంగా బతుకమ్మ పాటలు కోలాటాలు చప్పట్లతో ఆనందోత్సవాల మధ్య ముందుకు సాగారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో మహిళలు కొలలు వేశారు. స్థానిక పెనుగంగలో నిమజ్జనం చేశారు. అనంతరం వారి వెంట తెచ్చుకున్న సద్ది మూటలను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందంగా ప్రసాదాలు స్వీకరించారు.

## జన సురక్ష లోన్లపై అవగాహన

**లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్**



**ఖానాపూర్ (దస్తురాబాద్) అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం దస్తురాబాద్ మండలం అకొండపేట గ్రామంలో శుక్రవారం జన సురక్ష లోన్లపై అవగాహన కార్యక్రమాన్ని , జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు, మహిళా స్వయం సంఘాలకు ఆర్థిక భాగస్వామ్యం, జన్ ధన్ ఖాతాలు, కేవైసీ ప్రాముఖ్యత, రుణాలు, సైబర్ నేరాలు, అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో బ్యాంకు అధికారులు, మహిళా స్వయం సంఘాల సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్ లంటూ బీసీలతో ప్రభుత్వం చెలగాటం



**ఖానాపూర్ అక్టోబర్10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 42% రిజర్వేషన్లు అంటూ బీసీలతో చలగాటం ఆడింది అంటూ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో 9 కోర్టులో చెల్లదని తెలిసి కూడా ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని అన్నారు 50% రిజర్వేషన్లు దాటకూడదని సుప్రీంకోర్టు స్వయంగా స్పష్టం చేసినప్పటి కావాలని రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం అంటూ కేవలం బిహారి ఎన్నికల్లో బీసీల ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 9 నంబర్ జివో కు చట్టబద్ధత కల్పించకుండా చేతులు దులుపుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గౌరీకర్ రాజు, నాయకులు బిసి రాజన్న, శనిగారపు శ్రవణ్, సంద రాకేష్, కారింగుల సుమన్, సుద్దాల మహిపాల్, గాజుల అజయ్, వాల్ సింగ్, భుక్య బాబురావు, పుప్పాల గజేందర్, కొక్కుల ప్రదీప్ తోట సుమిత్, షోయబ్ పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు వార్డ్ మెంబర్ కు కూడా అవకాశం ఇవ్వొద్దు

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి): రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో ప్రతిపక్షాలకు వార్డు సభ్యుడు గెలిచేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా మనం



కష్టపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రం నుంచి రాకేష్, తన్వీర్ యువకుల ఆధ్వర్యంలో దాదాపు 40 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో యువకుల భవిష్యత్తు ఒక ప్రశ్నార్థకంగా మారిందని ప్రతి నిరుద్యోగి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో యువకులకు ఉద్యోగ కల్పన, నోటిఫికేషన్లు, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి అనేక చర్యలు చేపట్టిన నివాళులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పథకాలు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరు నచ్చితాము బీఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, జిల్లా యూత్ అధ్యక్షులు వారికి ఆదిత్య, టైలర్ రవి, రియాజ్, రాఘవేందర్, రామాంజనేయులు, బుచ్చన్న, వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ధన్వాడ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి) ధన్వాడ మండల పరిధిలోని పాత పల్లి గ్రామంలో నిన్న రాత్రి అతి భారీ వర్షాలు కురవడంతో రైతుల పొలాలు వరి పత్తి పంటలు నేలమట్టం అయ్యాయి వరి పంట



గాలివనాలకు నెల్లమటం అ యాయి పత్తి వానకు రాలి మొలకలు వచ్చాయి మరి నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కొట్టిన వానలు రైతులు చాలా మంది నష్టపోతున్నారు దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు రైతు సంఘం జిల్లా నాయకులు జి కృష్ణయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై రాజు వెంకటస్వామి వై నర్సింలు ఎం తిమ్మయ్య బి తిమ్మయ్య పీకే రాములు తిరుమలేశు నష్టపోయిన రైతులకు ప్రభుత్వము వెంటనే స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మల్దకల్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ): గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగులు తమ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామ అధికారుల సమక్షంలో మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామంలో గ్రామ పరిసరాలు పరిశుభ్రత మరియు అంటువ్యాధులు తగు జాగ్రత్తలు పై గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు యువతకు అందరికీ తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగులు కేశవులు,హజ్రత్,స్వామి,భూపతి తమ ఆటపాట మాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

వీపనగండ్ల ప్రజా జ్యోతి : సమాచార హక్కు చట్టం, 2005 అక్టోబర్ 12 న అమల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, సమాచార హక్కు చట్టం జాతీయ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి మరియు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు శుక్రవారం రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ఎలా అమ లులోకి వచ్చింది, చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తహశీల్దార్ ఆర్.వరలక్ష్మి మరియు నాయబ్ తహశీల్దార్ గడ్డం శివకుమార్ మాట్లాడుతూ ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపు, మరియు పౌరులకు ఉత్తమ సేవలు కల్పించడమని,ఎవరైన సమాచారం కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సత్వరంగా ఇవ్వడానికి ముందంజలో ఉండాలని సిబ్బందికి మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆర్టీఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, ఇవ్వాల్సిన సమాచారం %డ% అప్పీలు వ్యవస్థల గురించి సిబ్బందికి తెలియచేశారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్బిఐ బ్రాంచును ప్రారంభించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

దామరగిద్ద, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి): దామరగిద్ద మండలం మొగలమడక



గ్రామంలోశుక్రవారం నూతన ఎస్బిఐ బ్యాంకును ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రైతులు మాట్లాడుతూ ఏ మండలంలో లేని విధంగా దామరగిద్ద మండలంలో కానుకుర్తి గ్రామానికి ఒకే ఒక ఎస్బిఐ బ్రాంచ్ ఉన్నందు వలన మండలంలోని దూర ప్రాంతాల ప్రజలకు రైతులకు బ్యాంకు అవసరాలకు రాకపోకలకు తీవ్రఇబ్బందిగా ఉండడంతో గ్రామంలోని ప్రజల రైతుల సమస్యను పరిష్కరించాలని ఉ ద్దేశంతో నూతనంగా మరొక బ్యాంక్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావించి మొగలమడక గ్రామ యువకులు వినోద్తో పాటు తదితరులు గత కొద్ది రోజుల కిందట ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి నూతన ఎస్బిఐ బ్రాంచ్ ప్రారంభించుటకు అనుమతులు తెచ్చి మొగలమడక గ్రామం అయితే అందరికీ దగ్గరగా అందుబాటులో ఉంటుందని భావించి ఏర్పాటు చేసి నేడు గ్రామంలో నూతన ఎస్బిఐ బ్యాంకును రెబన్ కట్ చేసి ప్రారంభించినందుకు




గ్రామ ప్రజలు రైతులు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేశంలో జరుగుతున్న ఓట్ చోరీ కి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు అధికారులతో పాటు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.ఖ

# సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజలు అడిగిన సమాచారాన్ని నిర్దేశిత సమయంలో ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): సమాచార హక్కు చట్టం ప్రభుత్వ



అధికారుల పనితీరులో పారదర్శకత,జవాబుదారి తనాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించడం జరిగిందని,ఈ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.ఈనెల 5 నుంచి 12 వరకు ఆర్టీఐ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం గద్వాల ఐడిఓసీ సమావేశపు మందిరంలో జిల్లా అధికారులకు చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పౌరులకు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం వారు అడిగిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం ఇవ్వడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఆయా శాఖల నుంచి తమకు కావలసిన సమాచారాన్ని పొందడం పౌరుల హక్కుగా చెప్పారు.ఈ చట్టం ప్రకారం ప్రజలు అడిగిన సమాచారాన్ని నిర్దేశిత సమయంలో ఇవ్వకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వారోత్సవాల సందర్భంగా గ్రామాలు,మండల, డివిజన్,జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.సమాచార హక్కు చట్టం దరఖాస్తులను ఎలా అందజేయాలి,ఎలాంటి సమాచారాన్ని అడగకూడదు అనే విషయాలపై ప్రజలకు ముందుగానే తెలియ జేయాలన్నారు.ప్రజలు అడిగిన దాని ప్రకారం ఆయా శాఖలలో ఉన్న సమాచారాన్ని కచ్చితంగా ఇవ్వడం అధికారుల బాధ్యతగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో సమాచార హక్కు చట్టంపై ప్రతిజ్ఞ చేయించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం

చిన్నంబావి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఉదయం "ఫ్రైడే – డ్రైడే" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో హాస్టల్ లోపల, బయట పరిసరాలను పూర్తిగా శుభ్రపరిచారు. నీరు



నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వర్కర్ల ద్వారా శుభ్రం చేయించి, అవసరమైన చోట్ల బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ చల్లించారు.విద్యార్థులు నివసించే గదులు, వంటగదిని సైతం ఫినాయిల్ కలిపిన నీటితో కడిగి పరిశుభ్రంగా ఉంచారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, "వనపర్తి కలెక్టర్ గారి సూచన మేరకు ప్రతి శుక్రవారం ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.అలాగే ప్రతి రెండు నెలలకు ఒకసారి వీపనగండ్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందాన్ని పిలిపించి విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తున్నామని చెప్పారు. "అందరి సహకారంతో ఇప్పటివరకు పెద్దగా ఆరోగ్య సమస్యలు ఏవీ ఎదురుకాలేదు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు" అని పేర్కొన్నారు.ఇలాంటి పరిశుభ్రతా కార్యక్రమాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, వర్కర్లు, పత్రికా విలేకరులు, మీడియా మిత్రులు అందిస్తున్న సహకారానికి రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కర్లు నరేష్, ఆంజనేయులు, అలాగే గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టిఐ చట్టం ద్వారా దరఖాస్తుదారునికి నిర్ణీత సమయంలో సమాచారం అందించాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**జిల్లాలో కొనసాగుతున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలు**

**జిల్లాస్థాయి అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహణ**

మహబూబ్ నగర్, అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం, 2005 పైన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేంది ర బోయి అన్నారు. అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగం గా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లో అన్ని శాఖల అధికారులకు, పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు



లభించిందన్నారు. సమాచార హక్కు చట్టం రావటానికి ఎంతో పోరాటం జరిగిందని, రామన్ మెగసెసే అవార్డ్ గ్రహీత సామాజిక వేత్త సందీప్ పాండే, మాజీ ఐ.ఏ.ఎస్ అధికారిణి అరుణా రాయ్ లాంటి వారు ఎందరో కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉ ండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ఆర్టీఐ కి సంబందించిన దరఖాస్తు లని నిర్ణీత వ్యవధిలో సమాచారం అందించాలని, అదే విధంగా అప్పీల్ దరఖాస్తులు కూడా సమాచారం అందించాలని అన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ శాఖలకు పంపించిన ఆర్.టి.ఐ దరఖాస్తులు కొన్ని శాఖలలో పెండింగ్ లో నున్నట్లు, సమాచారం వెంటనే దరఖాస్తు దారునికి అందించి కలెక్టర్ కార్యాలయం లు కాపీ పంపించాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టం లో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే ప్రతీ దరఖాస్తు కి సమాధానాన్ని ఇవ్వడం సులభమన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పొంగి ప్రవహిస్తున్న నీటి ప్రవాహం వైపు ప్రజలు వెళ్లవద్దు

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ అక్టోబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) వర్షాలు కారణంగా చెరువులు, వాగులు నిండి లో లెవెల్ కాజ్ వేల పై,రహదారులపై పొంగి ప్రవహిస్తున్న నీటి ప్రవాహం వైపు ప్రజలు వెళ్ల వద్దని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల మండలం కిష్టారం గ్రామం నుండి అంబటాపుర్ వెళ్ళే దారిలో పోతిరెడ్డి చెరువు అలుగు పారి నీటి ప్రవాహం లో గురువారం దంపతులు గల్లంతైన ప్రాంతాన్ని కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. వర్షాల వలనజడ్చర్ల మండలం అంబటాపురం



గ్రామంకు చెందిన తానేం బాలయ్య, రాములమ్మ దంపతులు కిష్టారం నుంచి అంబటాపుర్ కు నడిచి వెళ్తున్న క్రమంలో పోతిరెడ్డి చెరువు అలుగు పారి ప్రవహించే నీటి ప్రవాహంలో చిక్కుకుని గురువారం సాయంత్రం గల్లంతైనారు. మార్గమధ్యలో ఉన్న పోతిరెడ్డి చెరువు మూడు సంవత్సరాల అనంతరం అలుగు పారింది. నీళ్లన్నీ కిష్టారం నుంచి అంబటాపుర్ కు వెళ్ళే రోడ్ పైకి వచ్చాయి అలుగు పారుతున్న నీళ్లలో నడిచి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఎస్.డి.ఆర్.ఎఫ్ 15 మంది సభ్యుల బృందం వారి కోసం గురువారం నుండి గాలింపు చర్యలు చేపట్టాయి. జిల్లా కలెక్టర్ కిష్టారం నుండి చెరువు ప్రవహించే ప్రాంతం వరకు సుమారు 5 కిలోమీటర్లు బైక్ పై పయనించి ఎస్.డి.ఆర్. ఎఫ్ జిల్లా అగ్నిమాపక అధికారి కిశోర్ ఆధ్వర్యంలో చేపట్టిన గాలింపు సహాయ చర్యలను పర్యవేక్షించారు.
తానేం బాలయ్య, రాములమ్మ దంపతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. వారికి ప్రభుత్వ పరంగా వచ్చే సహాయం అందించనున్నట్లు తెలిపారు. కిష్టారం నుండి అంబటాపుర్ వెళ్ళే మార్గమధ్యం లో మంజూరైన రోడ్డు పనులు చేపట్టి లో లెవెల్ కాజ్ వే స్థానం లో హై లెవెల్ కాజ్ వే బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీ రాజ్ డిఈని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్, ఆర్.డి. ఓ నవీన్, తహశీల్దార్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య

వెల్దండ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 10: బీసీ రిజర్వేషన్ ల పేరుతో బీసీ లను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని రాచూర్ మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక సమా వేశం లో ఆయన మాట్లాడుతూ, అమలు కానీ హామీలతో ప్రజలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మభ్యపెడుతున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో గ్రా మాలలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఏ ఎన్నికలు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధి స్తుందని అన్నారు.



## యువత భవిష్యత్తు సురక్షితంగా ఉండాలంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**– జాగృతి పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం**





**హసన్‌పర్తి, అక్టోబర్-10(ప్రజాజ్యోతి) :** వరంగల్ నగర పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం శుక్రవారం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ సరిహద్దులో ఉన్న ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్గా(వర్ధన్నపేట) బాలికల హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఐ చేరాలు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని, సైబర్ మోసాలకు బారిన పడకూడదని సూచించారు. చదువుపై దృష్టి పెట్టి, తల్లిదండ్రుల మాట వినాలని, బాల్యవివాహాలు, రోడ్డు ప్రమాదాలు, ఈవ్‌టీజింగ్, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే సైబర్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని సూచించారు. కళాబృందం సభ్యులు పాడిన జాగృతి గీతాలు విద్యార్థులలో చైతన్యాన్ని రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ సరిత మేడం, అధ్యాపక బృందం, బ్లూ కోట్ కానిస్టేబుళ్లు, కళాబృందం ఇన్‌చార్జి ఉమెన్ ఏఎస్సై నాగమణి, హెచ్‌సీలు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పీసీలు పూల్‌సింగ్, హెచ్జీలు శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. మొత్తం 450 మంది విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని మంచి సందేశాలను ఆచరించాలని ప్రతిజ్ఞ చేశారు.

## బీసీల వ్యతిరేక పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్

**– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట, అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** బీసీల వ్యతిరేక పార్టీలుగా బిజెపి, బీఆర్ఎస్ మిగిలిపోయాయని మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొప్పుల జోగంపల్లి పెద్ద కొడెపాక గోవిందపూర్ హుస్సేన్ పల్లి పత్తిపాక గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో కేంద్రం ఓటు చోరీకి పాల్పడుతుందని ప్రజల సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయస్థానాల నుండి ఎలాంటి స్పందన ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాస్త్రీయంగా కులగణన చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, శాసన సభలో బిల్లు పాస్ చేయించి గవర్నర్, రాష్ట్రపతికి పంపిస్తే బిజెపి అడ్డుకుందని ఆరోపించారు. అలాగే 2019 స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 50 శాతం మించకుండా కుదించిందని అన్నారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ కులగనన చేసి రిజర్వేషన్లు పెంచాల్సి ఉండగా ఎందుకు పెంచలేదో బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఓటు చోరీ చేస్తుందని, ఓటు చోరీ ఆపాలంటూ రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటానికి మద్దతుగా ప్రజల వద్ద సంతకాలను సేకరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి మారేపల్లి రవీందర్ చిందం రవి, చిట్టి రెడ్డి రాజి రెడ్డి, డిటి రెడ్డి సామల మధుసూదన్ నిమ్మల రమేష్ వైనాల కుమారస్వామి హైదర్ కుమారస్వామి వెంకట్ రాజిరెడ్డి ఏరుకొండ శంకర్ కొమ్ముల సదానందం పైడి బిక్షపతి భద్రయ్య నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ నేతలవి సిగ్గులేని విమర్శలు

**– బీసీలపై ప్రేమ ఉంటే కేసు విచారణలో ఇంప్లీడ్ అయ్యేవాళ్లేనా?**

**– బీసీల హక్కులపై బీ.ఆర్.ఎస్ నోరు విప్పడం హాస్యాస్పదం**

**– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**



**రాయపర్తి అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు బురద రాజకీయాలు మానకుంటే ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదు అని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు బీసీల హక్కుల కోసం కట్టుబడి ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీ.ఆర్.ఎస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా, సమాజంలో వెనుకబడిన వర్గాలకు తగిన న్యాయం చేసే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చట్టపరమైన అన్ని ప్రక్రియలు పూర్తి చేసిందని చెప్పారు. అయినా కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీ.ఆర్.ఎస్‌లు కలసి కుట్రలు పన్ని అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలులో భాగంగా ప్రభుత్వం కుల గణన చేపట్టడమే కాకుండా, ఏక సభ్య కమిషన్‌ను కూడా నియమించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ వద్దకు పంపితే దాన్ని రాష్ట్రపతి వద్దకు పంపి నెలలు గడిచిపోయినా నేటి వరకు తేల్చకుండా నాన్చుతున్నారు అన్నారు. ఈ వ్యవహారంలో బీ.ఆర్.ఎస్ ఒక్కసారైనా నిరసన తెలిపిందా? అని రవీందర్ రెడ్డి ప్రశ్నించారు. తాత్కాలికంగా హైకోర్టు ఆదేశాల మేరకు జారీ చేసిన జీవో నంబర్ 9 కింద ఎన్నికల ప్రక్రియ మొదలయ్యాక, దానిపై పిటిషన్లు వేయగా అన్ని పార్టీలు ఇంప్లీడ్ కావాలని కోరినా బీ.ఆర్.ఎస్, బీజేపీ ఒక్కటీ ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. బీసీల పట్ల మీ చిత్తశుద్ధి ఇంతేనా..? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తుంటే, బీ.ఆర్.ఎస్, బీజేపీలు తట్టుకోలేక రాక్షసానందం పొందుతున్నాయి అన్నారు. తాత్కాలికంగా కోర్టు ఇచ్చిన బ్రేక్‌ను చూసి సంతోషపడుతు న్నారు. కానీ బీసీలకు నిజమైన న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. బురద రాజకీయాలు మానకుంటే ప్రజలే బీ.ఆర్.ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారు. రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలు తెలంగాణ రాజకీయాల్లో కనుమరుగవడం ఖాయం అని ఆయన హెచ్చరించారు.

# లిల్లీపుట్ ముఖ్యమంత్రికి ఏం తెలియదు

**– 420 హామీల్లాగానే 42 శాతం రిజర్వేషన్ల డ్రామా – మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ 420 హామీల్లాగానే 42 శాతం బిసి రిజర్వేషన్ల డ్రామా అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్ లోని ఎర్రబెల్లి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ లిల్లీపుట్ ముఖ్యమంత్రికి పాలన తెలియదని, అసలు అవగాహన లేదని, మంత్రులు కూడా అట్లానే ఉన్నారని అన్నారు. కోర్టును గౌరవించకుండా పొద్దుగాల నామినేషన్లు తీసుకొని సాయంత్రం నవ్వుల పాలయ్యే పరిస్థితి ఈ ప్రభుత్వానిదని, పొద్దుగాల లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, దేవుళ్ళ మీద ఒట్టు పెట్టుడు తప్పా ఈ లిల్లీపుట్ ముఖ్యమంత్రికి ఏం తెలియదని అన్నారు. ఆయన మాటలు గతంలో ప్రజలు నమ్మారు కాని కోర్టులు నమ్మలేదు కాబట్టే హైకోర్టు గూబ గుయ్యి మనిపించిందన్నారు. రాష్ట్రంలో కనీసం ఇద్దరు మంత్రులు కలిసి తిరిగే పరిస్థితి లేదని, ఎవరి కుర్చీ ఎవరు లాక్కుంటారనే భయంతో ఉన్నారని, ఏ ఒక్క మంత్రి కూడా నియోజకవర్గంలో తిరగడం లేదన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక కొత్త డ్రామాకి తెరలేపి, స్థానిక ఎన్నికలు నిర్వహించలేకనే ఏదో కోర్టు ఆపిందని, తాము బిసిల కోసం అన్ని చేశాం అని చెప్పుకోవాలని కాంగ్రెస్ కుట్ర పన్నిందన్నారు. 55 ఏండ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉండి బిసిల గురించి ఎందుకు పట్టించుకోలేదు ? అని ప్రశ్నించారు. తూతూ మంత్రంగా జివో ఇచ్చి ఎన్నికలు నిర్వహించలేకనే ఇదంతా డ్రామా అని, నిజంగా బిసిల పట్ల ప్రేమ ఉంటే రిజర్వేషన్లపై కేంద్రంతో కొట్లాడండి. దానికి మేమంతా కలిసి వస్తామన్నారు. ఈ ప్రభుత్వం 22 నెలలు అయిందని, అధికారంలోకి వచ్చి బిసిలకి ఏం చేశారని, బిసి బంధు బందు పెట్టింది, చేప పిల్లల పంపిణీ బందు పెట్టింది, నాయి బ్రాహ్మణ, రజకుల ఉచిత విద్యుత్ బకాయిలు పెండిరగ్‌లో పెట్టింది, గొల్లకురుమలకు గొర్రెలు బందు పెట్టి ఇంకా ఏదో బిసిల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారని అన్నారు. అసలు రాష్ట్రాలకి రిజర్వేషన్ల అధికారం ఇవ్వడం నేరం అడుగితే జైల్లో పెట్టాలన్న ఈ రేవంత్‌రెడ్డిని మరి ఇప్పుడు ఏ జైల్లో పెట్టాలని, 42 శాతం బిల్లు గవర్నర్ ఆమోదం పొందకుండా ఎన్నికలకు పోవటమే ఒక తెలివి తక్కువ పని అన్నారు. ఈ రిజర్వేషన్ ప్రక్రియ సరిగా అమలుకాకనే బిహర్ లో ఎన్నికలు ఆగిపోయాయని, మహరాష్ట్రలో ఎన్నికలు జరిగినా 18 రోజుల్లో ఎన్నికలు రద్దు అయ్యాయని, ఈ మాత్రం సోయి ప్రభుత్వానికి లేదా పని ప్రశ్నించారు. ఈ కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల గ్రామాలు అన్ని వెనకబడిపోతున్నాయన్నాయన్నారు. 22 నెలల పాలనలో గ్రామ పంచాయితీలకు ఈ ప్రభుత్వం ఒరగ బెట్టింది ఏం లేదని,ఆనాడు కేసీఆర్ గ్రామాలు బాగుపడతేనే రాష్ట్రం బాగుంటుందని గ్రామ పంచాయితీలకు అధిక నిధుల ఇచ్చి అభివృద్ధి చేస్తే..ఈ ప్రభుత్వం ఆ గ్రామాల అభివృద్ధికి అడ్డుగా నిలవడంతో గ్రామాలు అధ్వాన్న స్థితిలోకి వచ్చాయన్నారు. అభివృద్ధి చేతగాక ఈ ప్రభుత్వం అమ్మకాలకు తెరలేపిందని, ఆర్టీసీని సైతం ప్రైవేటికరణ చేసే కుట్ర జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి 13 వందల 50 కోట్ల అప్పు చేసి ఆ అప్పును బస్సు చార్జీలు పెంచి ఆ కుటుంబంలోని మగవారిపై రుద్దుతున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ 2వేల కోట్లు ఆర్టీసీ బకాయిలు చెల్లించి అప్పుల్లో ఉన్నా ఆర్టీసిని అభివృద్ధిలో నడిపిస్తే ఈ దుర్మార్గ ప్రభుత్వం ఆర్టీసీని అమ్మేయాలని కుట్ర చేస్తుందని, ఈ ప్రభుత్వం పట్ల ప్రజలు కోపంగా ఉన్నారని, ఇంకా ఇలాంటి పిచ్చి పనులు చేసి వారి సహనాన్ని పరిక్షీస్తే ఉరికించి కొడతారు తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఒడిదల సతీష్ కుమార్ , శంకర్ నాయక్ పాలకుర్తి నియోజకవర్గం, వర్ధన్నపేట నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థిని విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఒక లక్ష్యం వైపు పయనించాలి

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య**






**ఆత్మకూరు, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** విద్యార్థిని విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఒక లక్ష్యం వైపు పయనించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవమును పురస్కరించుకొని ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరిసా పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఒక లక్ష్యం వైపు పయనించాలని, చదువు మీద శ్రద్ధ పెట్టడం తో పాటు మానసిక ఉల్లాసమైన ఆటలపై, పాటలపై, కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా కృషి చేయాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ మాట్లాడుతూ.. సమస్యల పట్ల ఓపెన్ మైండ్ సెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు . నిద్రలేమి, చదువు పట్ల టెన్షన్, ఆహారపు విధానాలలో మార్పులు, నిరంతరము విచారం వంటి వాటివల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. పిల్లలు ఎక్కువగా ఒంటరిగా చదవకుండా గ్రూప్ డిస్కషన్ చేసుకుంటూ చదవాలని సూచించారు, పరీక్షలు అనగానే భయపడకుండా ఒక ప్రణాళిక ప్రకారంగా పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని, అలాగే పరీక్షలలో పాస్ అవుతామా, ఫెయిల్ అవుతామా అని భయపడకుండా పట్టుదలతో చదవాలని సూచించారు. విద్యార్థులు ఎక్కువగా ఒత్తిడికి గురి కాకుండా ఉండాలని, అలాగే ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎవరికైనా భయం ఆందోళన కలిగిన ఏమీ అయినా ఆత్మహత్య ఆలోచన అనిపించిన 14416 టెలి మానస్ కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తాధర్ అహ్మద్, ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ స్పందన, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ జాయిస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జునేడి, హెల్త్ సూపర్వైజర్స్ కె. సంపత్, శ్రీనివాస్, సోషల్ వర్కర్ నరేష్, ఏఎన్ఎం సునీత ,ఆశా కార్యకర్తలు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**– సరి అయిన పోషణనిద్దాం ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం – సిడిపిఓ డెబోరా**





**రాయపర్తి అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** గర్భిణీలకు, బాలింతలకు, తల్లులకు, చిన్నారులకు పౌష్టికాహారము తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వర్ధన్నపేట సిడిపిఓ డేబోరా అన్నారు. శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో పోషణ మాసం లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రాజెక్టు లెవెల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదిమంది గర్భిణీలకు శ్రీమంతాలు, పదిమంది పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం, నలుగురు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని సిడిపిఓ, సూపర్వైజర్ ల చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలలో పాలు, గుడ్లు, ఆకుకూరలు బాలామృతం లాంటి మంచి పోషకాలు ఉన్న ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క తల్లి వారి పిల్లలకు పౌష్టికాహారం అందించేలా చూడాలని కోరారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు తల్లులు గర్భిణీలు పిల్లలతో పోషణ మాసం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత సమాచార హక్కు చట్టంపై హాజరైన వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిపిఓ డెబోరా, సూపర్వైజర్లు విజయలక్ష్మి, మాధవి లత, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, బ్లాక్ కోఆర్డినేటర్ అనిత, రాయపర్తి అంగనవాడి టీచర్లు కృష్ణవేణి, విజయ రాణి, శశిరేఖ, కవితలు, వర్ధన్నపేట అంగన్వాడి టీచర్లు రాయపర్తి మండలం అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బన్ను న్యూరో హెల్త్, రిహాబిలిటేషన్ సెంటర్‌లో అవగాహన సదస్సు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హనుమకొండ లోని బన్ను న్యూరో హెల్త్, రిహాబిలిటేషన్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హను మకొండ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్, సెషన్స్ జడ్జ్ డా.కె.పట్టాభి రామరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, కె.యు.సి. ఈ.సి. సభ్యురాలు కె.అనితా రెడ్డి, ఎంజీఎం ఆసుపత్రి సైకియాట్రిక్ విభాగానికి చెందిన డా.చిమ్మి కృష్ణ, అలాగే బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ అధ్యక్షులు వీరమల్ల చంద్రజిత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతిథి డా. కె.పట్టాభి రామరావు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఆరోగ్య ప్రాధాన్యతపై విలువైన సూచనలు అందించారు. డా.చిమ్మి కృష్ణ "మానసిక ఆరోగ్యం మరియు ఒత్తిడి నిర్వహణ" అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బన్ను స్పెషల్ స్కూల్ ప్రిన్సిపాల్ వీరమల్ల కిరణ్ కుమారి, టీచింగ్ & నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. డాక్టర్లు, సిబ్బంది, తల్లిదండ్రుల చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## "పదవి లేకున్నా ప్రజల కోసం ముందుండే నాయకుడు పూర్ణచారి



**పరకాల, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలో కొంతకాలంగా కొన్ని వీధిలైట్లు సరిగా వెలుగని సమస్యపై శుక్రవారం స్పందించారు 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి. మున్సిపల్ ఎలక్ట్రిషన్ విభాగం సహకారంతో రంగంలోకి దిగి వీధిలైట్లకు మరమ్మతులు చేయించారు. పదవి లేకున్నా ప్రజల సమస్యలను పట్టించుకుని, మున్సిపాలిటీ అధికారులకు సమాచారం ఇచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయడం పూర్ణచారి గొప్పతనాన్ని చాటుతోంది. "పదవిలో ఉన్నా లేకున్నా, ప్రజలతోనే నేను" అన్న మాటను ఆయన మరోసారి నిజం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు నివాసితులు పూర్ణచారికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల పక్షాన నిలబడే నాయకుడు అని అభినందనలు తెలిపారు.

## గద్దర్ 'పాలధార" పాటల పుస్తకంలో చౌటపల్లి గ్రామస్తుడు గౌరారపు డప్పు యుగేందర్ పాట



**పర్వతగిరి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** ప్రజా యుద్ధనౌక గద్దర్ అమ రత్వంపై గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 'పాలధార' గద్దర్ యాధిలో రాసిన పుస్తకంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన కళాకారుడు డప్పు ప్లేయర్ పాటల రచయిత గౌరారపు యుగేందర్ పాటకు స్థానం లభించింది. గద్దర్ వ్యాధిలో గోరేటి వెంకన్న, మిత్ర, ఏపూరి సోమన్న, అభినయ శ్రీనివాస్,యశ్పాల్, వరంగల్ శ్రీనివాస్, గిద్దె రాంనర్సయ్య ప్రముఖ తెలంగాణ రచయితలతో పాటు గౌరారపు యుగేందర్ రాసిన పాటకు అవకాశం కల్పించడం పట్ల యుగేందర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ శాంతి సిన్హా సంస్థ కార్యదర్శి జీవి సూర్యకిరణ్, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెలక్క కి, గద్దర్ తనయుడు సూర్యంకి యుగేందర్ వారికి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ కార్యకర్తలు



**చెన్నారావుపేట అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండ లంలోని జల్లి గ్రామంలో దొంతి మాధ వరెడ్డి ఆదేశాల మేరకు తొగరు చెన్నా రెడ్డి సహకారంతో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త దొడ్డ రాజ్యాలు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు వంగపండ్ల చిన్నరాజు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులు తుమ్మేటి సుభాష్ వారి కుటుంబాన్నికి 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద శంకర్, ఆకుల మహేష్, పిల్లల వీరన్న, నల్లకుంట్ల శ్రీను, దేశెట్టి రాజు, గరిగే రామ్మూర్తి, నల్లకుంట్ల వెంకన్న, నల్లగుంట్ల మల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జయరాం తండా (ఎస్)లో మినరల్ వాటర్ ప్లాంట్ రూమ్ నిర్మాణ పనులను పరిశీలన

**పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి, అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** మండలంలోని జయరామ్ (ఎస్)తండాలో శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ గది నిర్మాణ పనులను ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్ )గ్రామంలోగ్రామస్తుల వినతి మేరకు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు త్రాగు నీరు కొరకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం చిన్న రూమ్ ను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూమ్ పనులను పరిశీలించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. శుక్రవారం పనుల పురోగతిని పరిశీలించిన ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, ఐత జంపి పాల్గొన్నారు.

# పేరూరు వంతెనను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాగార్జునసాగర్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అనుముల మండలం,పేరూరు వంతెన గురువారం రాత్రి భారీగా నీటి తాకిడికి కొట్టుకపోవడంతో జిల్లా కలెక్టర్ అక్కడికి చేరుకుని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రజా రవాణా అంతరాయం కలగకుండా తక్షణమే తాత్కాలిక పునరుద్ధరణకు అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నాగార్జునసాగర్ శాసనస భ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో కలిసి పేరూరు గ్రామ శివారులోతెగిపోయిన వంతెనను పరిశీలించారు,ఇంజనీరింగ్ అధికారులు,గ్రామస్తులను వివరాలను అడిగి తెలుసుకున్న తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ వంతెన తెగిపోవడం వల్ల ప్రజల రవాణాకు,రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే తాత్కాలిక చర్యలు చేపట్టాలని,ఇందులో భాగంగా పేరూరు వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలురూపొందించాలని, అలాగే శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. 40 సంవత్సరాల కు పూర్వంనిర్మించిన ఈ వెస్టడ్ కాజ్ వే పై అటువైపు నుండి మదారి గూడెం,ఇటువైపు పేరూరు గ్రామాలను కలుపుతుంది అయితే చుట్టుపక్కల ఉన్న ఏడెనిమిది గ్రామాల ప్రజలు కూడా ఈ వంతెన తెగిపోవడం కారణంగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా ఆమె స్థానిక శాసనసభ్యులతో కలిసి వంతెనను పరిశీలించి తక్షణ చర్యలకు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హాలియా తహసిల్దార్ కార్యాలయంలో ఇదే విషయంపై మరోసారి శాసన సభ్యులతో కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజల రవాణాకు ఈ వంతెన అత్యంత అవసరమని అన్నారు వెంటనే తాత్కాలిక వంతెనకు తక్షణ చర్యలు చేపట్టాలని శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్ డి ఈ సతీష్,ఏ ఈ సాయి రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి,తహసిల్దార్ రఘు,ఎంపీడీవో సుజాత,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.







## అయ్యప్ప ఆలయంలో నాలుగవ రోజు అన్నదానం

### స్వాములకు అన్నప్రసాద వితరణకు దాతలు సహకరించాలి

### ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు

అనంతగిరి, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): మండల పరిధిలో తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షాధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ నాలుగవ రోజు సుమారుగా 240 మంది స్వాములు భిక్ష స్వీకరించినారని ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను, కుక్కడపు గోపాలకృష్ణ తదితర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగులకు చట్టం అనేక హక్కులు కల్పిస్తుంది

### – న్యాయమూర్తి సుజయ్

మిర్యాలగూడ,అక్టోబర్ 10,( ప్రజాజ్యోతి ): మానసిక వికలాంగులకు సైతం చట్టం అనేక రకాల హక్కులను కల్పిస్తుందని మిర్యాలగూడ సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో రవీంద్ర నగర్ లోని ఆశాజ్యోతి అసోసియేషన్ ఫర్ డిసబిలిటీస్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానసిక వికలాంగుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా, వారికి దక్కాల్సిన వాటికి అడ్డుపడ్డా శిక్షార్హులవుతారు అన్నారు. సమాజం మానసిక వికలాంగులను ఆదరించాలన్నారు. విధి వంచనకు గురైన మానసిక వికలాంగులను ఆదరిస్తున్న ఆశాజ్యోతి అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ధూపాటి మట్టయ్య, మేక కుమార్ రెడ్డి, రాజశేఖర్ నాయక్, రాయరపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న నాయకులు

### మండల నాయకులు వడ్లకొండ వెంకన్న

నాగారం,అక్టోబర్ 10 ప్రజా జ్యోతి: మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. శుక్రవారం పస్తాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తుంగతుర్తిలోని దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇంటికి వెళ్లి అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తంరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వడ్లకొండ వెంకన్న,మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోగుల విక్రమ్, మద్దెల భద్రయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగలగాని వెంకటయ్య, కడారి వీరాస్వామి,కాంగ్రెస్ నాయకులు బొజ్జ మురళి, లోడే రవి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వడ్లకొండ మనోజ్, పాల్గొన్నారు.



# మా వాటాని అడ్డుకుంటారా..!

### ఆగ్రహించిన బీసీ నాయకులు.. రాస్తారోకో

మిర్యాలగూడ, అక్టోబర్ 10,( ప్రజాజ్యోతి ): మా వాటాని అడ్డుకుంటారా అంటూ ఆగ్రహించిన బీసీ ఐక్య సంఘాల నాయకులు శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. బీసీ రిజర్వేషన్ అమలుపై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ కోదాడ – జడ్చర్ల రహదారిపై బైఠాయించి నినదించారు. దీంతో రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడి నిరసనను విరమింపచేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయం లో అందజేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు అంత వాటా కావాలంటూ రిజర్వేషన్ల కోసం ఏళ్ల తరబడి పోరాటం సాగిస్తున్నామన్నారు. ఆ పోరాట ఫలితంగానే ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం అమలు చేసేందుకు సిద్ధమైందన్నారు. దీన్ని ఓర్చుకోలేని అగ్రవర్ణాలు కోర్టులలో కేసులు వేసి అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. వారు సృష్టించిన అడ్డంకులతో హైకోర్టు స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం శోచనీయమన్నారు. ఇది బిసి లకు జరిగిన అవమానం అన్నారు. బిసి లను బానిసలుగా చూడాలని అనుకుంటున్నావారి భరతం పడతామన్నారు. రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి బీసీలు ఇకనైనా మేల్కొని బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించడానికి రాజకీయ జెండాలు పక్కనపెట్టి సంఘటితం కావాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, జక్కా నాగేశ్వరరావు, గాదెగొని మహేష్ గౌడ్, సురేష్ యాదవ్, రమేష్,కుక్కడపు సురేష్, జయరాజ్,చిరంజీవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.





## రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నల్గొండ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఎస్ఎల్ బీసీ కాలనీలోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరిపోయినన్ని నిధులు మంజూరు చేసినప్పటికీ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో సరైన వసతులు లేని కారణంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులపై కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, లేనట్లయితే కఠిన తప్పవని హెచ్చరించారు. ఆర్డీవోలు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిఖంగా తనిఖీ చేయాలని, ఎక్కడైనా సౌకర్యాలు లోపించినట్లయితే తక్షణమే సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా సౌకర్యాలు కల్పించడమే కాకుండా, భవిష్యత్తులో పొరపాట్లు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, తదితరులు ఉన్నారు.

## సైన్స్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

### విద్యార్థుల శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి

కోదాడ టౌన్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 17,18 తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సదరన్ సైన్స్ డ్రామా జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన



విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా, మెమెంటో తో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవజాతి ప్రయోజనం కోసం శాస్త్ర, సాంకేతిక రంగాల ఆవశ్యకత, యువతపై మాదకద్రవ్యాల ప్రభావం వంటి అంశాలపై చేసిన డ్రామా పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, గైడ్ టీచర్లు అశోక్ గౌడ్, లామ్ దేవరాజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## సమాచార హక్కు చట్టం వార్షికోత్సవల్లో పాల్గొన్న మజాహార్

### మజాహార్ ను అభినందించిన సమాచార హక్కు చట్టం కమిషనర్లు

కోదాడ టౌన్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి): సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెలంగాణ సమాచార కమిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో కోదాడ నియోజకవర్గం నుంచి సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట జిల్లా సభ్యులు ఎండి మజాహార్ పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాచార హక్కు రక్షణ చట్టం కోసం మజాహార్ చేస్తున్న కృషిని కమిషనర్లు దేశాల భూపాల్, మోసిన్ పర్వీన్ లు అభినందనలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.





## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

నల్గొండ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాలమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసినందున ఈనెల 13 (సోమవారం) న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమర్పించవచ్చని ఆమె స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

హుజూర్ నగర్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించి%శీ%దని, విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు . శుక్రవారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రం లో జరిగిన ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా విద్యా రంగం లో పురోగతి లేదన్నారు. పేద విద్యార్థులకు చదువును దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. గత ఆరు సంవత్సరాలనుండి విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు 8600 కోట్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మరియు ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 200 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు మరియు గురుకులాలు పక్కా భవనాలు లేక అద్దె భవనాలలో విద్యార్థులు కాలం వెళ్ళదీస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు లేవని తరగతి గదులు, టాయిలెట్స్, మంచినీరు, కరెంట్ సౌకర్యాలు లేకుండా పురాతన శిథిలావస్థలో వున్న పాఠశాల లో పేద విద్యార్థులు విద్యనుభ్యసిస్తున్నారన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేని పక్షం లో విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పల్లె వెంకట్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు పులుసు శ్రవణ్, డి వై ఎఫ్ ఐ నాయకులు వీరబాబు, నవీన్ తధితరులు పాల్గొన్నారు.



# గర్భిణులకు పోషక ఆహారంపై అవగాహన

కమ్మర్ పల్లి, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలోని శివాలయం ఆవరణలో శుక్రవారం భీంగల్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, తండ్రులు, అంగన్‌వాడి పిల్లలు ఉ






త్సాహంగా పాల్గొన్నారు. పోషణ మాసం సందర్భంగా పాల్గొన్న వారికి పోషకాహారం ప్రాధాన్యత, గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, పిల్లల పెంపకం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి భీంగల్ ప్రాజెక్ట్ సీడీపీఓ స్వర్ణలత, ఏసీడీపీఓ జ్ఞానేశ్వర్, బ్లాక్ కోఆర్డినేటర్ ప్రశాంత్ ,మెడికల్ అధికారి హసీనా బేగం, సూపర్ వైజారు మారుతి, సూపర్వైజర్ గంగా హంస ఆధ్వర్యంలో హైస్కూల్ బాలబాలికలకు వంటల పోటీలు నిర్వహించారు, పురుషులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు అంగన్‌వాడి పిల్లలకు రన్నింగ్ పోటీలు నిర్వహించగా, గెలుపొందిన అంగన్వాడి పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు యమున, మంజుల, అంగన్వాడి, టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు,

## దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 10 (ప్రజా జ్యోతి)
దళారులను ధాన్యం అమ్మి మోసపోవద్దు నిజామాబాద్ రూరల్ సిరికొండ





మండలం తూంపల్లి సొసైటీ పరిధిలో తూంపల్లి, గోప్య తాండ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించిన చైర్మన్ రాములు నాయక్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దళారులకు వరి ధాన్యం అన్ని మోసపోవద్దు రైతులకు సూచించారు. అనంతరం వైస్ చైర్మన్ అబ్బాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన గ్రేడ్ ఏ 2389 రూపాయలు కామన్ 2369 రూపాయలుగా నిర్ణయించారని అన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లో ధాన్యం విక్రయించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాము నాయక్, వైస్ చైర్మన్ అబ్బాస్, సొసైటీ సీఈవో ఎం దేవిలాల్, సొసైటీ డైరెక్టర్లు తెడ్ల లక్ష్మణ్, భీమయ్య, సుధా, ప్రవీణ్, సావిత్రి, బుచ్చన్న, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన వినయ్ రెడ్డి

ఆర్మూర్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):
ఆర్మూర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హెలిప్యాడ్ వద్ద స్వాగతం



పలికిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, తల్లి 11 రోజుల క్రితం మరణించడంతో 12 రోజుల కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా కు రావడంతో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు కార్యకర్తలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కు ధైర్యంగా ఉండాలని ధైర్యాన్ని చెప్పారు. జిల్లాలో ముఖ్యమంత్రి రావడంతో ట్రాఫిక్ నిబంధనలను పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేశారు.

# రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

### పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి

నిజామాబాద్ రూరల్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ బోర్గాం (పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద జిల్లా పోలీసు అధికారులు పటిష్ఠ బందోబస్తు మధ్య ఆహ్వానించారు. అనంతరం



కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేముల నరేందర్ రెడ్డి, మొహమ్మద్ అలీ షబ్బీర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్, రాష్ట్ర ఖజానా అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవాత్రి అనిల్, డీసీసీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వినయ్ రెడ్డి, ఎఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ ఐసీడీఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, ఉమ్మాజీ నరేష్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ హెలిప్యాడ్ చేరుకుని, హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.

# అధికారుల కోసం ప్రజల పడిగాపులు?

### రైతులపై దురుసుగా ప్రవర్తించిన సిబ్బంది

రాజంపేట, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):
రైతులకు అందుబాటులో ఉండి సేవలు



అందించాల్సిన అధికారులు కార్యాలయాన్ని అటెండర్లకు అప్పగించి వెళ్లిన ఘటన రాజంపేట తహసీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. రిజిస్ట్రేషన్లు, ఆదాయ, కుల ధృవపత్రాల కోసం ఉదయం నుంచే వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, మహిళలు, విద్యార్థులు గంటల తరబడి వేచి ఉండి చివరకు వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, జిపిఓలు, ధరణి ఆపరేటర్లు ఎవరూ కార్యాలయంలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకు రావాల్సిన అధికారులు రాకపోవడంతో మధ్యాహ్నం 12 గంటల వరకూ రైతులు ఆరుబయట కూర్చొని వేచి ఉన్నారు. ఈలోగా, ప్రజలు అధికారులు ఎప్పుడు వస్తారో అడగగా, అక్కడ ఉన్న కొంతమంది సిబ్బంది రైతులపై దురుసుగా ప్రవర్తించినట్టు సమాచారం. “మాకు తెలియదు, బయట వేచి ఉండండి” అంటూ కఠినంగా సమాధానమిచ్చారని బాధిత రైతులు తెలిపారు. పొందుర్తి గ్రామానికి చెందిన ఉ మారాణి మాట్లాడుతూ %-% “నా కుమారుని చదువుకోసం కుల, ఆదాయ సర్టిఫికెట్ కోసం ఉదయం 9 గంటలకు వచ్చాను. కానీ ఎవరూ లేరు, ఎప్పుడు వస్తారో తెలియదని సిబ్బంది చెబుతున్నారు” అని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యాలయంలో సిబ్బంది లేక ఖాళీ కుర్చీలు కనిపించడం ప్రజల్లో అసహనాన్ని



కలిగించింది. ప్రజలకు అందుబాటులో ఉ ండాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు తీవ్రంగా విమర్శించారు. ఈ విషయమై స్పందించిన తహసీల్దార్ జానకి తెలిపారు %-% “నేను ప్రస్తుతం కామారెడ్డి ఆర్డిఓ ఆఫీసులో ఉ న్నాను. రావడానికి కొంత సమయం పడుతుంది” అని అన్నారు.

# చిన్నారులకు దగ్గు మందుల వాడకంపై జాగ్రత్తలు

రాజంపేట అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)
చిన్నారులకు దగ్గు, జలుబు రాగానే సిరప్ రూపంలో మందులు ఇవ్వడం ప్రమాదకరమని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. పిల్లలకు దగ్గు మందుల వాడకంపై జాగ్రత్తలు పాటించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ సూచనల మేరకు రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ విజయ మహాలక్ష్మి, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రెండేళ్లలోపు బాలలకు దగ్గు మందులు ఇవ్వకూడదని, ఐదేళ్లలోపు పిల్లలకూ సాధారణంగా సిరప్ వాడరాదని ఆమె పేర్కొన్నారు. ఐదేళ్లు దాటిన చిన్నారులకు అవసరమైతే మాత్రమే వైద్యుల పర్యవేక్షణలో, తగిన మోతాదులో, తక్కువ కాలం పాటు సిరప్ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు నాణ్యమైన తయారీ ప్రమాణాలు కలిగిన ఉత్పత్తులనే



రోగులకు అందించాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా, 2025 మే నుండి 2027 ఏప్రిల్ వరకు గడువు గల ఎస్ఆర్%-%13 బ్యాచ్ “కోఫ్ సిరప్”ను వాడరాదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరించింది. తమిళనాడులోని స్రేసన్ కంపెనీ తయారు చేసిన ఈ సిరప్‌ను వినియోగిస్తున్న వారు వెంటనే సమీప ఔషధ నియంత్రణ అధికారులకు అప్పగించాలని సూచించింది. సంబంధిత ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు దీనిని కఠినంగా అమలు చేయాలని డీఎంహెచ్వోలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో దగ్గు మందుల వినియోగంపై ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా సూచించారు.

# సమాచార హక్కు చట్టం 2005 ని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శకంగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్టిఐ 2005 వారోత్సవాలలో భాగంగా అన్ని జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు మరియు డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల ఆర్టిఐ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆర్టిఐ చట్టం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను మరియు చట్టం అమలు తీరు, ఆర్టిఐ చట్టంలో ఉన్న అంశాలను వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పారదర్శకత, జవాబుదారీ తనం ను పెంపొందించేందుకు ఆర్.టి.ఐ చట్టం తీసుకు తీసుకువచ్చారని ఆర్టిఐ చట్టం లక్ష్యాన్ని నెరవేర్చేలా అన్ని కార్యాలయాల పిఐఓ లు ప్రజలు అడిగిన సమాచారాన్ని ఎలాంటి దాపరికం లేకుండా నిర్ణీత సమయంలో నిర్ణీత పద్ధతిలో అందించాలని




అన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఐ చట్టం అమలును ఆర్టిఏ చట్టం మార్గదర్శకాలు ప్రకారం అమలు చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, జిల్లా అన్న కలెక్టర్ లోకల్ బాడీ చందర్ నాయక్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, సెక్షన్ ఆఫీసర్స్, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పిఐఓ లు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహంలో వైద్య శిబిరం

భిక్కనూరు అక్టోబర్ 10( ప్రజాజ్యోతి):
బిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ని ఏడు ఉపకేంద్రాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ మరియు వైద్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ గారి ఆదేశాల మేరకు వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫీవర్ సర్వే జరిపి అవసరం ఉన్నవారికి మందుల పంపిణీ చేయడం




జరిగింది. అదేవిధంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహం లోని పాఠశాల మరియు కళాశాలలో వైద్యాధికారి దివ్య సందర్శించి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ క్యాంపులో అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలను పరిశీలించి తగు సూచనలు చేస్తూ మందుల పంపిణీ చేశారు హాస్టల్ సంరక్షణలో ఎక్కువగా స్కెబిస్ వ్యాధితో బాధపడుతున్నారని గుర్తించి, పిల్లలందరినీ కూర్చోబెట్టి వ్యక్తిగత పరిశుభ్రత గురించి విపులంగా సూచించారు. కేవలం వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల స్కేబిస్ వ్యాధి రాదని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టవల్ లను, దుప్పట్లను ప్రతి వారం వేడినీటిలో శుభ్రం చేసుకోవాలని, స్నానం చేసేటప్పుడు వేడి నీటిని ఉపయోగించాలని ,చేతి గోర్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలని, తడి దుస్తులు ధరించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ మరియు సూపర్వైజర్ రాజమణి,సతీష్ ,ఏఎన్ఎం యాదమ్మ, ఆశా కార్యకర్తలు నీలిమ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించండి

### సివిల్ సప్లై కమిషనర్ కు వినతి.

### రైస్ మిల్లర్ల బృందం: కమ్మ సత్యనారాయణ!

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)
రాష్ట్ర పౌర సరఫరాలు, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్రని



రాష్ట్ర రైస్ మిల్లర్స్ సంఘ ప్రతినిధి బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మిల్లర్ల సమస్యలను సవివరంగా విన్నవించి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు గణపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వీరేశం, కిష్టయ్య, కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ కమ్మ సత్యనారాయణతో పాటు వివిధ జిల్లాల రైస్ మిల్లర్స్ నాయకులు పాల్గొన్నారు. మిల్లర్ల తరఫున ప్రభుత్వం అమలు చేస్తున్న బియ్యం సేకరణ, చెల్లింపుల్లో జాప్యం, లాబ్ టెస్టింగ్ విధానం, గన్ని బస్తాల కొరత, మిల్లర్లపై విధిస్తున్న జరిమానాలు, రవాణా సమస్యలు వంటి పలు అంశాలను ప్రతినిధులు వివరించారు. మిల్లర్ల సమస్యలు విన్న సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వీటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## చౌదర్పల్లిలో వరి పంటను పరిశీలించిన జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త కే రాహుల్ విశ్వకర్మ












(రేగోడ్ ప్రజా జ్యోతి 10 అక్టోబర్) రేగోడు మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో నాణ్యమైన విత్తనము ఆ రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా వరి పంటకు సంబంధించిన ఎన్ టి యు 10-10 రకం వంగడాన్ని జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ పరిశీలించారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రైతులతో మాట్లాడుతూ నాణ్యమైన విత్తనంతో పంటలు సమృద్ధిగా పండించి తద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని మహోత్తర లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ప్రతి మండలంలో రెవెన్యూ గ్రామానికి విత్తన కిట్లు అందజేయడం జరిగిందని అన్నారు నాణ్యమైన విత్తనాలను రైతులు తమ కులాల్లో పండించి పండిన తర్వాత ఆ విత్తనాల్ని ఇతర రైతులకు చేరవేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఇది విత్తన లభ్యతను పెంచడమే కాకుండా నాణ్యమైన విత్తనంపై అవగాహన కల్పించుటకు దోహదపడుతుందని అన్నారు రైతులకు అవసరమైన సూచనలను తెలియజేస్తూ సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని వరి పంటలో సమగ్ర చీడపీడల యాజమాన్యం మరియు ఈ మాసంలో చేపట్టవలసిన వ్యవసాయం పనుల గురించి రైతులకు వివరించారు కార్యక్రమంలో వ్యవసాయ భూలక్ష్మి ,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం యంగ్ ప్రొఫెషనల్-1 ఎస్ శ్రీకాంత్, రైతులు బోయిని పెంటయ్య, ఊషయ్య తదితరులు పాల్గొన్నారు

# భ్రమల్లో కాంగ్రెస్ నేతలు

- బస్మాసుర హస్తంలా మారిన అభయ హస్తం - కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల
- హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి - మాజీ ఎమ్మెల్యే యం పద్మ దేవేందర్ రెడ్డి పిలుపు

మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 10 : కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ రూపొందించిన బాకీ కార్డును బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారనీ ఆరోపించారు. హౌస్ అరెస్టులు చేస్తే బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదనీ , ఎన్ని అరెస్టులు చేసిన, కేసులు పెట్టిన కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు.ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. కాగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులోనీ వివరాలను వివరించాలని దిశ నిర్దేశం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయన్నారు. మోసపోతే గోస పడతామని ఎన్నికలకు ముందు కేసీఆర్ పదే పదే చెప్పారు, అదే ఇవాళ నిజమైందన్నారు. ఎకరానికి రూ.15,000 ఇస్తామన్న హామీ ఏమైంది? అది బాకీ, రూ.2 లక్షల రుణమాఫీ ఊసేలేదు, అది బాకీ, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి చేతులెత్తేశారు,అది కూడా బాకీనే. ఇవన్నీ బాకీ కాదా?" అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాల హామీ బాకీ. నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, 22 నెలలుగా ప్రతి నిరుద్యోగికి వేలల్లో బాకీ పడింది. ఈ మోసానికి కాంగ్రెస్ ఏం సమాధానం చెప్తుంది? "మహాలక్ష్మి పథకం పేరుతో ఆడబిడ్డలను ఇంత దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం మరొకటి లేదు,నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పినరు బాకీ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక పెళ్లైన ఆడబిడ్డలకు తులం చొప్పున బంగారం బాకీ అయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పిఏసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్,ఆర్ కె శ్రీనివాస్, విశ్వం, మాయ. మల్లేశం, కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్ లింగారెడ్డి, మెదక్ హవేలీఘన్పూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, నాయకులు ప్రభు రెడ్డి, కిష్టయ్య, ఎలక్షన్ రెడ్డి,ఇస్మాయిల్, బట్టి. ఉదయ్, సాంబశివరావు, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి నారాయణ, ప్రభాకర్ రాములు, బాలయ్య, మోహన్, మండల నాయకులు మాజీ సర్పంచ్లు ఎంపిటీసీలు తదితరులు ఉన్నారు.

## చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి

ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే



మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 10 : మనో వేదనకు గురైన ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ మండలం కాజిపల్లి శివారులోని అటవీ ప్రాంతంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం కాజీపల్లి గ్రామానికి చెందిన కాంద్ర యేసు ( 51) గత 14 సంవత్సరాల క్రితం భార్య భాగ్యమ్మ మృతి చెందడంతో నాటి నుండి కుటుంబం పోషణ బాధ్యత ఇబ్బందిగా మారింది. మృతుని కుమారుడు గణేష్ వైన్స్ హైదరాబాదులో వైన్స్ లొ పనిచేస్తూ ఉండగా కూతురు గాయత్రి చేగుంట లో విద్య నభ్యసిస్తూ ఉంది.కాగా ఇంటి నుండి వెళ్లిన యేసు తిరిగి రాకపోవడంతో భయాందోళన చెందిన కుటుంబికులు వెతకడం మొదలుపెట్టగా అడవిలో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెంది ఉన్నాడు. దింతో కుటుంబ సభ్యులు బంధువులు రోదనలు మిన్నంటాయి. ఈ మేరకు మెదక్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి 5 వేల ఆర్థిక సహాయం అందించారు.

## ఏటీసీలో శిక్షణతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







మెదక్ (ప్రజాజ్యోతి) 10 అక్టోబర్ : మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం కేంద్రంలోని అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని హవేలి ఘనపూర్ మండలం లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ ఏ. టి. సి సెంటర్ మొత్తం కలియ తిరిగి సౌకర్యాలను జరుగుతున్న వివిధ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ శిక్షణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట ఏటిసి సెంటర్ నిర్వాహకులు. సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టొద్దు

- ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్





చిన్నకోడూరు, అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి): రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దని ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ రైతులకు సూచించారు.మండల పరిధి మాచాపూర్ శివారులో రోడ్డుపై మక్కలు, ధాన్యం పోసిన రైతులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయటం వల్ల రాత్రి సమయంలో వాహనదారులకు ప్రమాదాలు జరిగి మృతి చెందే అవకాశం ఉందన్నారు. ఇప్పటికి జిల్లాలో రోడ్డు ప్రమాద ఘటనలు జరిగాయని గుర్తు చేశారు. ఏదైనా ప్రమాదం జరిగితే రోడ్డుపై ధాన్యం పోసిన రైతుపై కేసు నమోదు చేయటం జరుగుతుందన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నింబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. ఏసిపి వెంట ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై సైఫ్ అలీ ఉన్నారు.

## బీరంగూడకిష్టారెడ్డిపేట రహదారి జంక్షన్‌ల మారనున్న రూపురేఖలు

- 1.50 కోట్లతో జంక్షన్‌లు అభివృద్ధి - శివాజీ, గాంధీ విగ్రహాలు ఏర్పాటు - పరిశీలించి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






పటాన్ చెరు/ప్రజాజ్యోతి బీరంగూడ%-%కిష్టారెడ్డిపేట ఔటర్ రింగ్ రోడ్ వరకు 68 కోట్ల రూపాయలతో 100 ఫీట్ల విస్తృత రహదారి రూపకల్పన కొనసాగుతుండగా, ఆ రహదారి పరిధిలోని ముఖ్య కూడళ్ల అభివృద్ధికి మరో అడుగు ముందుకు పడింది. మండే మార్కెట్, గ్రీన్ ఫీల్డ్, పటేల్ గూడ డబుల్ బెడ్‌రూమ్ జంక్షన్ ల ను ఆధునికంగా అభివృద్ధి చేసేందుకు రూ.1.50 కోట్ల నిధులు కేటాయించినట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రెవెన్యూ, మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ఈ మూడు జంక్షన్ ల ను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ%-%కిష్టారెడ్డిపేట రహదారి పరిధిలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ప్రణాళికతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనే ఈ రహదారి విస్తరణకు 68 కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే తెలిపారు, రహదారి పరిధిలోని మండే మార్కెట్ జంక్షన్, గ్రీన్ ఫీల్డ్ జంక్షన్, పటేల్ గూడా డబుల్ బెడ్‌రూమ్ జంక్షన్ లో సిగ్నలింగ్ సిస్టమ్, రోడ్డు విభజనలు, పాదచారుల మార్గాలు, సౌందర్యవత్కరణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ జంక్షన్‌లో మహారాజా శివాజీ విగ్రహం, పటేల్ గూడా డబుల్ బెడ్‌రూమ్ జంక్షన్‌లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు,త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని అన్నారు,అదేవిధంగా సింఫనీ కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు పూర్తి అయినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తి అయితే ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, తహశీల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ట్రాఫిక్ సీఐ లాలూ నాయక్, డీఈ వెంకటరమణ, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఎల్ఓసి అందజేత

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్, అక్టోబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )న్యాల్కల్ మండలం చాల్కి గ్రామానికి చెందిన మొహమ్మద్ గౌసియా బేగం, సి/ఓ మొహమ్మద్ మహబూబ్ అనారోగ్య సమస్య రావడంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరారు.చికిత్స నిమిత్తం (250,000 /-) రెండు లక్షల యాభై వేల రూపాయలుఖర్చు వస్తుంది అని వైద్యులు తెలుపడంతో బాధితురాలికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ని సంప్రదించగా తక్షణమే వారు స్పందించి వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ రోడ్లు %డ% భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బాధితురాలు మొహమ్మద్ గౌసియా బేగం కి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద (250,000 /-)రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓ సి ని విడుదల చేయించారు. ఈ ఎల్ ఓ సి ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా॥సిద్ధం. ఉజ్వల్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడు మొహమ్మద్ గౌసియా బేగం,సి/ఓ మొహమ్మద్ మహబూబ్ కుటుంబ సభ్యులకు అందించారు. వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, సత్వార్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ యం.పి.పి. రాములు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు భీమయ్య,వెంకట్ రెడ్డి, అశ్విన్ పాటిల్, ప్రతాప్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాంతం రిజర్వేషన్ అమలు చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్




తొగుట అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొగుట మండల కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన బీసీ నాయకులు సమావేశమై 42 శాతం బీసీలకు కేటాయించిన రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్సింలు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎలక్షన్ ప్రచారంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లకు డిక్లరేషన్ చేస్తామని చెప్పినా నేటికీ అది అమలు కాలేదని, బీసీల రిజర్వేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి అడ్డుకున్నారన్నారు. స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధుల నుండి ముఖ్యమంత్రి పదవుల వరకు కూడా అగ్రవర్ణాలే అనుభవిస్తున్నారని, జనాభా ప్రాతిపాదికను బట్టి అగ్రవర్ణాలకు కూడా 10 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని బీసీ నాయకులు కోరారు. రాబోయే రోజుల్లో బీసీల రాజ్యాధికారం వస్తుందని , అగ్రవర్గాలు బీసీల రిజర్వేషన్ల 42 శాతాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమం కన్నా బీసీల ఉద్యమం చాలా ఉధృతంగా ఉంటుందని, అగ్రవర్గాలను ప్రతి గ్రామంలో తిరగనియ్యమని బీసీ నాయకులు హెచ్చరించారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ 42 శాతానికి అమలు చేస్తూ బీసీలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జికేఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు పాతుకుల వెంకటేశం, సిరినేని గోవర్ధన్, గొడుగు ఐలయ్య ముదిరాజ్, కురుమ యాదగిరి, ఐలగొండ చంద్రశేఖర్ గౌడ్, తగరం అశోక్, చిక్కుడు బాలమల్లు, ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలి




జహీరాబాద్, అక్టోబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో పని చేస్తున్నటువంటి సిబ్బందికి ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని ఆలస్యంగా జీతాలు చెల్లించటం వల్ల మూలంగా లోన్స్, ఇయంఐ లు, ఇంటి అద్దెలు సకాలంలో చెల్లించలేక పోతున్నామని జహీరాబాద్ హాస్పెటల్ సిబ్బంది వాపోతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, కుమారస్వామి, విక్రమ్, శివరాణి, సంగమేశ్ తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను అతిగా వినియోగించొద్దు

- టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్



సిద్దిపేట , అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) : అవసరమైన మేరకే సోషల్ మీడియాను వినియోగించాలని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ సూచించారు. శుక్రవారం కాకతీయ టెక్నో స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, గంజాయి వంటి మత్తు పదార్థాల ప్రమాదం, ఈవ్‌టీజింగ్‌పై అమలులో ఉన్న నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు కఠినంగా అమలులో ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలిపారు. తెలియని వ్యక్తులు పంపించే లింకులు క్లిక్ చేయకూడదన్నారు. గూగుల్ పే, ఫోన్ పే వంటి యాప్‌ల ద్వారా డబ్బులు పంపేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరని తెలిపారు. ఎవరైనా వేధింపులకి గురైతే వెంటనే ఫిర్యాదు చేయండి, పేరు గోప్యంగా ఉంచబడుతుందని షీటీమ్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, షీటీమ్ సభ్యులు ఎఎస్ఐ కిషన్, మహిళాకానిస్టేబుళ్లు మమత, రజని, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంది అగ్రవర్ణాలే

- రాజ్యాధికారం అగ్రవర్ణాల చేతిలో ఉన్నంత కాలం బహుజనులు బానిసలే!
- రాజకీయాలకు అతీతంగా బీసీలు ఏకమవ్వాలి
- అగ్రవర్ణాలు అడ్డుకుంటే బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మౌనం ఎందుకు!




**తాండూరు అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** అగ్రవర్ణాల కుట్రలో భాగంగానే బిసి రిజర్వేషన్ ను రాకుండా కోర్టు ద్వారా అడ్డుకున్నారని కోర్టులో పిటిషన్ వేయకుండా మాధవరెడ్డిని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజకుమార్ పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంలో కోర్టు ద్వారా స్టే విధించే విధంగా అగ్రవర్ణాలకు చెందిన వారి కుట్రకు నిరసనగా శుక్ర వారం రోజు తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం, హైకోర్టు ద్వారా స్టే ఇప్పించడం అగ్రవర్ణాల కుట్రలో భాగమని తీవ్రంగా విమర్శించారు. రాజ్యాధికారం అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నంతకాలం బహుజనులు బానిస లుగానే ఉంటారని ఆవేదన వ్యక్తప రిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి సయ్యద్ షుకూర్, జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి విజయలక్ష్మి, జగదీశ్వరి, పెద్దేముల్ మండల అధ్యక్షురాలు శివ లీల,బీసీ సంఘం సోషల్ మీడియా ఇంచార్జ్ బస్వరాజ్,బీసీ సంఘం బషీరాబాద్ మండల అధ్యక్షులు నరేందర్,రజక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ,నాయి బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు పరమేష్, ముదిరాజ్ సంఘం కార్యదర్శి రాము, బీసీ సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జరుపుకోవాలి

ఎల్‌బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని దసరా దేవాలయం ప్రాంగణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనేది హయత్ నగర్ గ్రామ ప్రజలందరూ జరుపుకునేదని, పార్టీలకు పండుగకు ముడి పెట్టకుండా పార్టీలకతీతంగా బొడ్రాయి పండుగను విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.ఒక మంచి కార్యక్రమానికి అన్నివేళలా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,మల్లేష్ ముదిరాజ్,బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆధ్వర్యంలో రాస్తారోకో

- షాబాద్ మండల కేంద్రంలోని దుకానాలు బంద్ చేసి కందిహైవే లింక్‌లో రాస్తా రోకో నిర్వహించడంతో స్థంభించిన వాహనాలు
- బీసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ



**షాబాద్ అక్టోబర్ 10(ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో నేడు తెలంగాణ బందుకు పిలుపునిస్తున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘాల అధినేత రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపునివ్వడం జరిగింది బీసీసిన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ సూచన మేరకు చేవెళ్ల నియోజకవర్గంలో వివిధ మండలాలలో మరియు షాద్నగర్ నియోజకవర్గం లోని మండలాలలో బీసీ సేన నాయకులు పెద్ద ఎత్తున ధర్నా చేసి బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కావాలని నినాదాలు చేస్తూ రాస్తారోకోలు నిర్వహించడం జరిగింది మండలంలోని తాసిల్దార్లకు వినతి పత్రం అందించారు బీసీ సేనకు మద్దతుగా వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు 40 సంవత్సరాల నుంచి బీసీలకు అన్యాయం జరుగుతుందని అగ్రకులాల వారు బీసీలకు ను అనుచివేతకు గురి చేస్తూ పబ్బం గడుపుతున్నారని సామాన్య ప్రజలను మోసం చేస్తూ జీవో నెంబర్ 9 ని ముందుకేస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తూ బీసీలను అణగదొక్కుతూ బీసీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదని ఉద్దేశంతో ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారు ఈ కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, మండల అధ్యక్షులు దయ్యాకర్ చారి, ఉపాధ్యక్షుడు బాలరాజ్, యువజన అధ్యక్షులు అజయ్ కుమార్, మల్లేష్, మహేందర్, విటలయ్య, బీసీ సేన నాయకులు శ్రీశైలం, క్యామ నారాయణ, బిజెపిరాము, రాఘవ చారి, స్వామిసార్, గోపాల్, కుమ్మరి శ్రీను, సత్యనారాయణ, మాజీసర్పంచ్ రవీందర్ యాదావ్, వెంకట్ యాదావ్, రమేష్ యాదావ్,మరంపల్లి వెంకటేష్ మరియు బీసీసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు బీసీల హక్కు..



- రాజకీయ పార్టీల ద్వంద్వ వైఖరి
- జనాభా ప్రాతిపదికన బీసీలకు అవకాశాలు రాకపోవడం బాధాకరం
- బీసీలు రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకి అతీతంగా నిరసనకు పిలుపు
- వికారాబాద్ జిల్లా టీజీఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్

**పరిగి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్ల సాధనలో భాగంగా, పాలకులు, పార్టీల ధ్వంధ్వ నీతికి వ్యతిరేకంగా పరిగిలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర వికారాబాద్ జిల్లా టీజీఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆద్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు బీసీల హక్కని బీసీ రిజర్వేషన్ల కల్పనల్లో ప్రభుత్వం అలాగే రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్న ద్వంద్వ వైఖరికి నిరసనగా బీసీలు రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకి అతీతంగా నిరసన కార్యక్రమాలను నిర్వహిద్దాం అని పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం దగ్గర లేక గ్రామ కూడళ్ళలో నల్ల బ్యాడ్జీలతో లేక ఇతర శాంతియుత మార్గాల ద్వారా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. భారత స్వాతంత్రం వచ్చి రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తయినా బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు రాకపోవడం బాధాకరమని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా అన్ని రంగాలలో ప్రజాస్వామిక పోరాటాల ద్వారా బీసీల వాటాను సాధించుకుందా మని తెలిపారు. బీసీలు ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని ముకుంద నాగేశ్వర్ కోరారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు అంగోత్ వీరేందర్ నాయక్, వివిధ సంఘాల నాయకులు గోవింద్ నాయక్, రఫీ, శ్రీశైలం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరాన్ పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా వేణి టాలెంట్ స్కూల్‌లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

- బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం - పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు





**పరిగి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఆన్ లైన్ మోసాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు అన్నారు. పరిగి పట్టణము లోని కృష్ణా వేణి టాలెంట్ స్కూల్ లో శుక్రవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు ఆద్వర్యంలో పరిగి ఎస్ఐ బి కృష్ణా మోహన్ అలాగే కళా బృందం ఇంచార్జ్ అశోక్ సమక్షంలో విద్యార్థులకు షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు, 1930, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కాని బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ షీ టీం నం-181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తోపాటు షీటీం సభ్యులు శోబ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై స్టే బీజేపీ బిఆర్ఎస్‌ల రహస్య బంధం బట్టబయలు అయ్యింది

- బీసీలకు మంచి జరగడం ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేపోతున్నాయ్
- ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బాకీ కార్డు పేరుతో రాజకీయ డ్రామా వేస్తున్నారు
- ఎన్నికలు ఎప్పుడైనా బషీరాబాద్‌లో హస్తం జెండా ఎగురుతుంది.
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి మా ఎన్నికల ఎజెండా
- బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్



**బషీరాబాద్ అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** బీసీల రిజర్వేషన్‌పై స్టే బిజెపి బిఆర్ఎస్ బంధం బట్టబయలైం దని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుఎస్ వెంకటేష్ మహారాజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ నిన్న హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల పై జరిగిన సుదీర్ఘ వాదనలు, కాంగ్రెస్ పార్టీ తరఫున భారత దేశ ప్రముఖ లాయర్లులో ఒకరైన అభిషేక్ మను సంఘ్వి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎందుకు ఇవ్వాలో చాలా స్పష్టంగా న్యాయ స్థానానికి వివరిం చారు. కానీ దురదృష్టవశాత్తు హైకోర్టు స్టే విధించడం విచారకరం అన్నారు. ఎంతో మంది 42 శాతం రిజర్వేషన్లు కోసం ఎన్నో బీసీ సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, దాదాపు 60 మంది దాకా అన్ని పార్టీలు ఇంప్లిఎడ్ పిటిషన్ వేయగా కేవలం బిఆర్ఎస్ బిజెపిలు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయలేరు ఇందులోనే వారి చిత్తశుద్ధి తెలుస్తుంది పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదన్నది సుప్రీంకోర్టు ఆదేశం మాత్రమే జీవోకు మూలమైన చట్టాన్ని సవాల్ చేయకుండా జీవోను మాత్రమే ఛాలెంజ్ చేయడం కుదరదు రిజర్వేషన్ల గరిష్ట పరిమితి 50 శాతం దాటకూడదు అని సుప్రీంకోర్టు ఆదేశమే తప్పితే రాజ్యాంగంలో ఎక్కడా ఎలాంటి నిబంధన ఈ పరిమితి విధించలేదు. డేటా ఆధారంగా ప్రభుత్వానికి, శాసన వ్యవస్థకు తగిన నిర్ణయం తీసు కునే అధికారం ఉంది. 2018లో తెలంగాణ పంచాయితీరాజ్ చట్టంపా సైన సమయంలో ఈ కసరత్తు జరగలేదు. 2019లో ఈడబ్ల్యూఎస్10 శాతం రిజర్వే షన్లు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ఫలితంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటి అదనం గా10 శాతం అంటే మొత్తం రిజర్వేషన్ల శాతం 60 శాతానికి చేరుకుంది. గవర్నర్‌కి పంపిన బిల్లును ఆమో దించలేదు, అలాగని వెనక్కి పంపనూ లేదు గవర్నర్‌కి బిల్లును పంపి నెల కాదు 6 నెలలు గడిచాయి. చట్టాన్ని సవాల్ చేయ కుండా కేవలం ఆ చట్టం ఆధారంగా జారీ చేసిన జీవోపై మాత్రమే అభ్యంతరాలు చెబుతూ పిటిష నర్ల వాదనలు జరిగాయి. బిల్లులు పాస్ చేసే విషయం లో చట్ట సభల్లో భిన్నాభిప్రాయాలు, గొడవలు ఉంటాయి కానీ ఈ బిల్లును అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో ఆమోదించిపాస్ చేశాయి.ఎంతో మంది 42 శాతం రిజర్వేషన్లు కోసం ఎన్నో బీసీ సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, దాదాపు 60 మంది దాకా అన్ని పార్టీలు ఇంప్లిఎడ్ పిటిషన్ వేయగా కేవ లం బిఆర్ఎస్ బిజెపి ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయలేరు ఇందులోనే వారి చిత్తశుద్ధి తెలుస్తుంది.మా ఏఐసీసీ పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పైపూర్తి నమ్మకం ఉంది బీసీలకు న్యాయం కాంగ్రెస్ పార్టీతో నే అవుతుంది అని హైకోర్టు అడిగిన అన్ని రకాల వివరాలు అందించి కోర్టును ఒప్పించి వీలైతే సుప్రీం కోర్టు కి వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు ప్రభుత్వం చేపడుతున్న నమ్మకం మాకు ఉంది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుఎస్ వెంకటేష్ మహారాజ్ అన్నారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి





**బాలాపూర్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మీర్ పేట్ లో గల తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బస్వ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల మొత్తం బ్రేస్ట్ క్యాన్సర్ నెలగా భావిస్తారని ఈ మధ్యకాలంలో క్యాన్సర్ అనే వ్యాధి చిన్న, పెద్ద తేడా లేకుండా వేగంగా వ్యాపిస్తుందని ఈ క్యాన్సర్ వ్యాధిని నిర్ధారించుకోవడం కోసం ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 500 మందికి ఈ క్యాంపు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలోనే నిర్ధారిస్తే దాని మందులతో కట్టడి చేయవచ్చునని ఈ క్యాన్సర్ అనే వ్యాధి ఎప్పుడు బయటపడకుండా శరీరంలోనే ఉండి చివరి దశలో ఉత్పన్నం కావడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రజలు ముందస్తుగా సంవత్సరానికి ఒకసారి అయినా పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. అందులో భాగంగానే ఈ ఉచిత క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ హెచ్ఓడీ కృష్ణ ప్రసాద్, కళాశాల సెక్రెటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్, రేడియాలజిస్ట్ డాక్టర్ రేణుక, ప్రవళిక, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సునీత, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు బైపాస్ రోడ్డు రైతుల పరిహారం చెల్లించాలి

- రూ 25 కోట్ల నిధులు విడుదల చేయాలని నివేధిక
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే బీఎంఆర్



**తాండూరు, అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారంగా మరో రూ 25 కోట్ల రూపాయల విడుదల చేయడం కోసం ప్రత్యేక జి.ఓ. ద్వారా నిధులు విడుదల చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్ (ఐఎఎస్)ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్న బైపాస్ రోడ్డును నిర్మించేందుకు భూమి కోల్పోయిన రైతులకు చెల్లించాల్సిన పరిహారం కోసం రూ 25 కోట్ల నిధులను విడుదల చేసేందుకు ప్రతిపాదనలు పంపించానని చెప్పారు. దీంతో సానుకూలంగా స్పందించిన రోడ్లు బోనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ త్వరలోనే జి.ఓ జారీ చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. భూమి కొలిపిన రైతులకు పరిహారం చెల్లిస్తే రోడ్డు నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేసినందుకు చర్యలు తీసుకుంటారని చెప్పారు.ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, తదితరులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ అడ్డుకోవడం హైకోర్టు

స్టే ఇవ్వడం అగ్రవర్ణాల కుట్ర భాగమే




**యాలాల్ అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** బీసీల అభివృద్ధి ఓర్వలేక ప్రతిపక్ష బిజెపి టిఆర్ఎస్ పార్టీ అడ్డుకోవడమే బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ఆర్డర్కు వ్యతిరేకంగా ఫిషరీస్ జిల్లా చైర్మన్ శ్రీధర్ ఆధ్వర్యంలో తాండూర్ క్యాంప్ కార్యాలయం ప్రత్యేక సమావేశం నిర్వహించారు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు మాట్లాడుతూ బీసీల అభివృద్ధిని ఓర్వలేకనే ప్రతిపక్ష టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అడ్డుపడుతున్నా యని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు విమర్శించారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ముందుకొస్తే రిజర్వేషన్లు అమలు కాకుండా ప్రతిపక్ష పార్టీలు అడ్డుపడుతున్నాయని అన్నారు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయితే కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని అడ్డుకుంటున్నట్లు వారు అన్నారు ఎన్ని అడ్డంకులు వేసినా త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని అందులో 42 శాతం బీసీలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రితో సహా ధర్నా చేసిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు బిజెపి రాష్ట్రాలను ముక్కలు చేయడానికి మాత్రం ఆమోదించడం జరుగుతుంది బీసీ బిల్లుపై మాత్రం ఆమోదం తెలపకపోవ డం చూస్తుంటే ఇది బిసి వర్గాలు సహించేయని అన్నారు ఈ కార్యక్రమంలో యాలాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప మైపాల్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కులపై బీజేపీ బీఆర్ఎస్ ద్రోహం

- బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్
- మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు




**బషీరాబాద్ అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** బీసీల హక్కుల పై బిజెపి బిఆర్ఎస్ ద్రోహం చేసిందని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలల్ నరసింహులు గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావుఒక ప్రకటనలోమాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు గవర్నర్ దగ్గరా, రాష్ట్రపతి దగ్గరా ఇంతకాలం పెండింగ్‌లో పడేయడానికి కారణం ఎవరు బీజేపీ పెద్దల ఆదేశాలు బీఆర్ఎస్ సహకారం అని అన్నారు

ఈ రెండు పార్టీలు ముసుకు దొంగలుమాటల్లో బీసీ ప్రేమ, పనిలో బీసీ వ్యతిరేకం.బీసీల రిజర్వేషన్‌కి అడ్డు పడింది బీజేపీ, బీఆర్ఎస్ లే కేసులు వేయించింది కూడా ఆ రెండు పార్టీలే, బీసీల హక్కుల కోసం పోరాడుతున్నది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే తెలంగాణ రాష్ట్ర లో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ప్రధానమంత్రి మోడీ నిఒప్పించి ఒత్తిడి చేసి బీసీలకు న్యాయం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు అన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలు చేస్తే అడ్డుకుంది బిజెపి, బిఆర్ఎస్ లే

- కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు లొంకా నర్సింలు



**తాండూరు, అక్టోబర్ 10 ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుకుంది బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలే అని కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు (ఎల్ ఎన్ ఆర్) గుర్తు చేశారు. శుక్రవారం రోజు ఒక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంద ని చెప్పారు. కావాలని అడ్డుకొనడం కోసం బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు అడ్డుకుని బిసి ద్రోహులుగా మిగిలిపోతారని విమర్శించారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బీసీ రిజర్వేషన్ల పెంపును రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంతో పోరాడుతుందని చెప్పారు.

# శ్రీ సూర్య దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల, అక్టోబర్10, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణములోనిచింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో2025అక్టోబర్10 ఆశ్వీయుజ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం సంకటహర చతుర్థి పర్వదినం పురస్కరించుకొని దేవాలయం లో ఘనంగా నిర్వహించారు ఈ



కార్యక్రమంలో భక్తులు, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలుచేశారు.

తదుపరి భక్తులచే లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.

కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు

ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోద్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొద్నాల లత, వడ్లగట్ట స్వాతి, ప్రసన్న, రజిత, గంగమ్మ, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల రూరల్, అక్టోబర్10, ప్రజాజ్యోతి

జగిత్యాల రూరల్ మండలం లోని గ్రామాలలో 2025అక్టోబర్ 11 శనివారం రోజున 33/11 కేవీ పోరండ్ల మరియు 33/11కెవి పొలాస సబ్ స్టేషన్లలో మెయింటనెన్స్ దృష్ట్యా పోరండ్ల సబ్ స్టేషన్




పరిధిలోని పోరండ్ల, బాలపల్లి, కన్నాపూర్, కండ్లపల్లి, హనుమాజీపేట్ మరియు పొలాస సబ్స్టేషన్ పరిధిలోని పొలాస, గుల్లపేట, అనంతరం రోడ్డాం, అగ్రికల్చర్ కాలేజ్, ఎక్స్ప్రెస్ ఫీడర్, హైదర్ పల్లీ గ్రామాలలో మధ్యాహ్నం 03:30 గంటల నుండి 05.00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని బి.సుందర్ ఏ ఏ ఈ పొలాస తెలిపారు ఈ విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు సహకరించగలరు అని కోరారు.

# ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 10,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని స్థానిక గాంధీ నగర్ యూపీహెచ్ జెవస్ రాంవెల్ నందు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఆర్టీఐ యాక్ట్ 2005 గురించి అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం అక్టోబర్ 10న



నిర్వహించబడే ఒక ముఖ్యమైన ఆరోగ్య అవగాహన కార్యక్రమం.ప్రతి ఒక్కరి జీవితంలో సమాజంలో మానసిక ఆరోగ్యం యొక్క ప్రోత్సహించడానికి ప్రాముఖ్యతను అవగాహన కల్పించడానికి ఈ అక్టోబర్ 10 రోజున జరుపుకుంటాము అని అన్నారు. మానసిక అనారోగ్యం యొక్క కళంకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఈ లక్ష్యాన్ని సమర్థించమని ప్రోత్సహించడం మానసిక ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి జీవితంలోని అన్ని అంశాలలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పడం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో డా.అర్చన పోఎస్సీడి,ఎస్సీడి సూపర్వైసర్ బి.మురళి,స్థానిక వైద్యురాలు డా. కృష్ణకుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్ సిబ్బందిపై దాడి

హుజూరాబాద్, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి :

పట్టణంలోని కరీంనగర్ రోడ్డులోని ఓ రెస్టారెంట్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులకు దాడికి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గురువారం రాత్రి రెస్టారెంట్ మూసే సమయంలో ముగ్గురు వ్యక్తులు భోజనం కావాలని వచ్చి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. గొడవ పెరిగగా మరి కొంత మంది వచ్చి సిబ్బందిపై దాడి చేశారు. ఈ దాడిలో రెస్టారెంట్లో పని చేసే సిబ్బందికి గాయాలు అయ్యాయి. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో దాడి చేసిన వ్యక్తులు అక్కడికి పారిపోయారు. గాయాలైన సిబ్బందిని చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెస్టారెంట్ యాజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పేదింటిలో మెరిసిన ఆణిముత్యం

## కష్టం ముందు పేదరికం ఓడిపోయింది.

జగిత్యాల టౌన్,అక్టోబర్ 10,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని తులసి నగర్కు చెందిన దేశవేని రాజేష్ అనే యువకుడు నిరూపించాడు పేదరికం చదువుకు అడ్డంకి కాదని, పట్టుదల ఉన్నవారిని ప్రపంచం ఆపలేదని. జీవితం తన ముందుంచిన కఠినతరమైన అడ్డంకులను దాటుకుంటూ, తన స్వప్నాన్ని నిజం చేసుకున్న రాజేష్ కథ ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. రాజేష్ తండ్రి ఒక సాధారణ టెంట్హౌస్ వ్యాపారం నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆదాయం తక్కువైనా, ఆశయాలు మాత్రం ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. తండ్రి రోజు పగలు కష్టపడి టెంట్ పని చేసుకుంటూ, రాత్రిళ్లు కొడుకును చదివించేందుకు ఖర్చు సరిపడేలా ప్రతి రూపాయిని ఆదా చేసేవాడు. నా కొడుకు నేను ఎదుర్కొన్న కష్టాలు చూడకూడదు అనే తండ్రి హృదయంలోని ఆశయం ఈ విజయానికి బలమైన మూలం. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన రాజేష్ చిన్నప్పటి నుంచే చదువుపట్ల మక్కువ చూపేవాడు. ఇంట్లో లైటు లేకపోతే దీపం వెలుగులో చదివేవాడు, పుస్తకాలు కొనలేకపోతే పాత పుస్తకాలతో నేర్చుకునేవాడు. ఉదయాన్నే పేపర్ వేయడం, సాయంత్రం తండ్రికి టెంట్ పనుల్లో తోడ్పడటం, రాత్రిళ్లు చదువు పట్ల సంపూర్ణ సమయాన్ని



కేటాయించడం ఇదే రాజేష్ జీవిత విధానం.ఇటీవల వెలువడిన సీపీగెట్ పీజీ ప్రవేశ పరీక్షలో ఎంఏ రాజకీయ శాస్త్ర విభాగంలో రాష్ట్రస్థాయిలో 28వ ర్యాంకు సాధించడం ద్వారా రాజేష్ తన కష్టాన్ని, క్రమశిక్షణను విజయంతో సాక్ష్యం చేశాడు. తండ్రి చెమట చుక్కల విలువను, తల్లి ఆశీర్వాదాల బలాన్ని తన ర్యాంకుతో ప్రపంచానికి చూపించాడు.రాజేష్ చెబుతున్నాడు పేదరికం మనల్ని ఆపదు. మన కలలే మనకు ఇంధనం. క్రమశిక్షణ, నిబద్ధత, కష్టం ఇవే మన విజయం యొక్క నిజమైన చావి చెవులు. పేదరికం మన బలహీనత కాదు, మన ఆత్మబలం పరీక్షించే అద్దం.తన విజయంతో రాజేష్ తమలాంటి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు మార్గదర్శకుడయ్యాడు. విద్య అంటే కేవలం మార్కులు కాదు, మనసులోని నమ్మకం అని అతను నిరూపించాడు. ఈ విజయానికి వెనుక ఉన్న తండ్రి త్యాగం, కొడుకు పట్టుదల కలిసి రాసిన కథ ఇది పేదింటి పసిడి బిడ్డ ప్రపంచానికి స్ఫూర్తి.రాజేష్ భవిష్యత్తు లక్ష్యం సివిల్స్ పరీక్షల్లో రాణించడం. సమాజానికి సేవ చేయాలి, పేదలకు తోడుగా ఉండాలి అనే అతని ఉద్దేశం స్ఫూర్తిదాయకం. తండ్రి చెమట చుక్కలకు తగిన గౌరవం ఇవ్వాలనే సంకల్పంతో అతడు ఇంకా ముందుకుసాగుతున్నాడు.

దేశవేని రాజేష్ విజయగాథ ప్రతి యువకుడికి ఓ బోధ పేదరికం మనపై నీడ వేయగలదు గానీ, కష్టపడే మనసుని ఎప్పుడూ ఆపలేదని చెబుతుంది.

# జడ్పీహెచ్ఎస్ లో ప్రపంచ తపాల దినోత్సవ వేడుకలు

వేములవాడ, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):

వేములవాడ అర్బన్ మండలం అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ తపాల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జీ విట్టల్ మాట్లాడుతూ తపాల సేవలు ఎంతో గణనీయమైనవి, చిన్నతనంలో వాటిని ఉపయోగించుకుని ఎన్నో రకాల అనుభూతులు పొందామని అన్నారు. అనంతరం అనుపురం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సృజన్ కుమార్ మాట్లాడుతూ సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టల్ రికరింగ్ డిపాజిట్, తదితర పోస్ట్ ఆఫీస్ సేవలను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. తదనంతరం సృజన్ కుమార్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఎల్ సిఎస్ కోఆర్డినేటర్ మానువాడ శంకర్,




ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కామనీ, రవీందర్, ఎన్ రమేష్, కే కవిత, లక్ష్మీనారాయణ, నికిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం

## కలెక్టర్ పమేలా సత్పతి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)

పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ హై స్కూలులో శుక్రవారం సభ, విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పోషకాహారం పై అవగాహన పెంచుకొని వంట చేయాలని మహిళలకు సూచించారు. తినే ఆహారం ద్వారా అందే పోషకాలనుప్రతిఒక్కరూతెలుసుకోవాలన్నారు. చాలామంది అధిక బరువు తో బాధపడుతుండటానికి ప్రధాన కారణం అధికంగా నూనె, తీపి వినియోగించడమేనని పేర్కొన్నారు.తక్కువ అన్నం ఎక్కువ కూరలు తీసుకోవాలన్నారు.లింగ వివక్ష చూపకుండా పిల్లలకు ఇంటి పనులు, వంట పనులతో పాటు ఆరోగ్యకర ఆహారం తయారు చేసే(వండే) విధానం నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. పాలిచ్చే తల్లులు తప్పనిసరిగా ఐరన్ కాల్షియం, మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐరన్, కాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తారని 30 ఏళ్లు దాటిన మహిళలు



ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లివైద్య పరీక్షలు చేయించుకుంటూ అవసరమైన మాత్రలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేను సైతం ఎన్జీవో ఆధ్వర్యంలో ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఆకట్టుకున్న హెచ్ఎం పాట కలెక్టర్ పాలనను, జిల్లాలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలను వివరిస్తూ పాఠశాల హెచ్ఎం ఆలపించిన పాట అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటరమణ, సీడీపీఓ సబిత మెప్మా పిడి స్వరూప రాణి, వైద్యాధికారి సనా, ఎన్జీవో ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామా

హుజరాబాద్, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి :

42 శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తుందని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అబద్దాల పుట్టని, ఎన్నికల ముందు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల గురించి గందరగోళం సృష్టిందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ గురించి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేసినప్పుడే రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమి లేదని ప్రజలకు తెలిసిందని అన్నారు. 50 యేండ్లు కేంద్రాన్ని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ పరిపాలించిందని, వారికి జీవోల అమలుపై అవగాహన ఉండదా అని ప్రశ్నించారు. మోసం చేస్తేనే ప్రజలు నమ్ముతారని మరో సారి ప్రజలను మోసచేయడానికి 42 శాతం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారని ఎద్దేవా చేశారు. బీసి రిజర్వేషన్ల అంశం సరైందని, కానీ శాసనసభ తీర్మాణం చేస్తేనే సరిపోదని, పార్లమెంట్లో కూడా బిల్లు ఆమోదిస్తేనే జీవో అమలు అవుతుందని ఈ జ్ఞానం సిఎం రేవంత్రెడ్డికి లేదా అని పేర్కొన్నారు. 42 శాతం బీసి రిజర్వేషన్ శాసనసభ పరిధిలో ఉండదని, దానికి రాజ్యాంగ సవరణ చేయాలని, పార్లమెంట్లో నే బీసి రిజర్వేషన్ సాధ్యం అవుతుందని న్యాయ నిపుణులు ముందే చెప్పినప్పటికి మొండిగా జీవోను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందని అన్నారు. గతంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఇలాగే రిజర్వేషన్లను ఎన్నికలు నిర్వహించారని ఎన్నికల అనంతరం హైకోర్టు వాటిని రద్దు చేసిందని గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవోను అమలు చేస్తుందని అన్నారు. రిజర్వేషన్ల విషయాన్ని పక్కనపెట్టి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలకు ముందు మాజీ ప్రజాప్రతినిధులు చేపట్టిన అభివృద్ధి పనులను బిల్లులను చెల్లించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. పెద్ద కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తున్న ప్రభుత్వం మాజీ ప్రజాప్రతినిధులు చేసిన పనులకు నిధులను విడుదల చేస్తున్న ప్రభుత్వం మాజీ ప్రజాప్రతినిధులు చేసిన పనులకు నిధులను ఎందుకు విడుదల చేయడం లేదని మండిపడ్డారు.హుజూరాబాద్ నియోజకర్గంతో 25యేండ్ల సంబంధం ఉందని, బీజేపీలో స్థానిక సంస్థలకు బీఫాం ఇచ్చేది నేనే, అభ్యర్థులను గెలిపించేది నేనేనని అన్నారు. గత రబీలో కొనుగోలు చేసిన సన్నరకం దాన్యానికి ఇప్పటి వరకు



బోనస్ ఇవ్వలేదని, రుణమాఫీ సైతం చేయలేదని తెలిపారు. హైడ్రాతో పేదల ఇండ్లు కూల్చారే తప్పా హైదరాబాద్కు ఒరిగిందేమి లేదని పేర్కొన్నారు. మూసి అభివృద్ధి చేయాలి కానీ పేద ప్రజలకు నష్టం చేయవద్దని హితవు పలికారు. ఆశా, అంగన్వాడి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ లాంటి చిన్న ఉద్యోగుల వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు గత కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, నాయకులు సురేందర్రెడ్డి, ప్రభాకర్రెడ్డి, సంపత్రావు, బండి కళాధర్, అనురాగ్, చైతన్యరెడ్డి, అంకతి వాసు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరానిలిపివేత

జగిత్యాల అర్బన్, అక్టోబర్10, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని అర్బన్ గ్రామాలలో2025 అక్టోబర్11 శనివారం రోజున ఉదయం 09 గంటల నుండి 12 గంటల వరకు . వరకు 33/11 కేవీ సబ్ స్టేషన్ అంతర్గామ మరియు 33/11 కేవీ సబ్ స్టేషన్ వాటర్ వర్క్స్ ( రాజేషునీ గుట్ట)లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కాబట్టి ఈ క్రింది గ్రామాలు అయిన



హస్నాబాద్, లింగంపేట, ఇండస్ట్రియల్ ఫీడర్, అంతర్గామ, అంబరీపేట, ఒడ్డెర కాలనీ , మరియు అంతర్గామ ఎక్స్ప్రెస్ ఫీడర్ లోని అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ 33/11 కెవి సబ్ స్టేషన్ తారకరామ నగర్ లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున తారకరామా నగర్, ధరూర్, నర్సింగాపూర్ మరియు వంజరిపల్లి గ్రామాల అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులుసహకరించగలరు అని జగిత్యాల విద్యుత్ శాఖడివిజనల్ ఇంజనీర్ కే. గంగారాం తెలిపారు.

# ఆర్థికంగా వెనుకబడిన కులాలను పైకి తీసుకురావడానికి ప్రయత్నించండి

ముస్తాబాద్ :అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి )

కుల గణన ప్రకారం రిజర్వేషన్ నిర్ణయం వెనుకబడిన తరగతులను పైకి తీసుకురావడం చాలా మంచి నిర్ణయం అని మెట్టు రామ శర్మ అన్నారు కానీ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలన్నారు భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరములు దాటిందని ఎన్ని సంవత్సరాలలో ఎంతమంది అభివృద్ధి చెందారో బీసీ వర్గాలలో లెక్కించాలని అన్నారు ఎస్సి వర్గాలలో కూడా ఎంతమంది పైకి వచ్చారు వారిని కూడా లెక్కలోకి తీసుకోవాలి అని వారికి రిజర్వేషన్లు అవసరం లేదన్నారు వారిని ఎస్సీ బై ఓ సి బి సి వై ఓ సి కింద లెక్కించి మిగతా వాళ్లకు న్యాయం చేయాలని అన్నారు కులాలను అడ్డం పెట్టుకొని లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తుంటే పేదలు పేదలు గాని మిగిలిపోతారని దీనికి పరిష్కారం కావాలన్నారు.



# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం తేటతెల్లమైంది

చొప్పదండి, అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):

భారతీయ జనతా పార్టీ బిసి మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం ఆధ్వర్యంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టం వచ్చినట్టుగా వివరించడం వల్లే హైకోర్టు స్టే ఇచ్చిందని ఆరోపించారు. ఈ తీర్పునకు కాంగ్రెస్ సర్కారే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న ఎన్నికలలో బిసి సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



నాయకులు మాజీ ఎంపిటిసి తోట కోటేష్ ,మాజీ ఉపసర్పంచ్ బైరవని కిట్టు గౌడ్, తాటికొండ కుమార్ ,ఏముండ్ల రవి ,ఎడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి టపాసులు యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

హుజరాబాద్, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి :

దీపావళి సందర్భంగా హుజురాబాద్ లోని దీపావళి టపాసుల యూనియన్ నూతన కార్యవర్గం శుక్రవారం స్థానిక హై స్కూల్ గ్రౌండ్ లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జమాల్ పూర్ అనిల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడు గా ఐతే కిషోర్, ప్రధాన కార్యదర్శి గా బుర్ర కుమార్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు గా చొక్కారపు యాదగిరి లతో పాటు కోశాధికారిగా మాడిశెట్టి బాలకృష్ణన్లు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ సభ్యులుగా భూపతి లచ్చన్న, కొమురవేల్లి కిరణ్, గౌతమ్, ముఖ్య సలహాదారులుగా మొలుగు భానుచందర్, గోస్కుల రాజ్ కుమార్ లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల సభ్యులందరూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి అధ్యక్షుడుగా ఎన్నుకున్న సభ్యులందరికీ తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోలి వేణు, బన్నీ మైస, జల్సా, భరత్, బండి సాయి కృష్ణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నిర్వాహకులైన మాజీ ఎమ్మెల్సీ బాలసానికి అభినందన కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపిన రామసహాయం నేటి విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంపొందించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో బాలసాని సన్యాసయ్య మెమోరియల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్



టెన్నిస్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.క్రీడాకారులతో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి.. వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే నచ్చిన క్రీడలో సాధన చేస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఎల్లప్పుడూ లభిస్తుందని, ప్రపంచంతో పోటీపడేలా నూతన క్రీడా విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గెలుపోటములను పట్టించుకోవద్దని ఆత్మవిశ్వాసంతో, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.ఇంత చక్కటి టోర్నీని ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ను ఎంపీ అభినందించారు. అసోసియేషన్ బాధ్యులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్,కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి, డాక్టర్ రవి మారుతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, టీఏసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకప్పుడు మంచినీటి కాలువ

### ఇప్పుడు డ్రైనేజ్ కన్నా దారుణం

ముదిగొండ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)

వెంకటాపురం బి ముదిగొండ సాగునీటి కాలువ పచ్చటి పంట పొలాలకు సాగు నీరు అందించే సాగర్ కాలువ నేటి డ్రైనేజీ కన్నా



దారుణంగా తయారైంది. ఒక్కప్పుడు ఇదే కాలువ లో రైతులు ,రైతు కూలీలు, పొలాల్లో శ్రమించి వచ్చేటప్పుడు దాహం తీర్చునేవారు అలాంటి కాలువ ,ఎన్ ఎస్ పి అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లన డ్రైనేజీ కన్నా దారుణంగా తయారైంది. కాలువలో బీరు సీసాలు ప్లాస్టిక్ చికెన్ షాపు వ్యర్థాలు నిండి కలుషితమైన పరిస్థితులు ఏర్పడ్డాయి వెంటనే ఉన్నత అధికారులు పర్యవేక్షించి సాగునీటి కాలువ ను చెత్తాచెదారాలను తొలగించి శుభ్రపరచవలసిందిగా ముదిగొండ వెంకటాపురం రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎన్. శ్రీనివాస్ నియామకం

### శుభాకాంక్షలు తెలిపిన భద్రాద్రి జిల్లా బి.ఎడ్. కళాశాలల బృందం

భద్రాచలం ,అక్టోబర్ 10,ప్రజాజ్యోతి :

కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇటీవల నియమితులైన డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఎడ్. కళాశాలల ప్రతినిధుల బృందంశుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యా



రంగం అభివృద్ధి దిశగా విశ్వవిద్యాలయం పలు నూతన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యా ప్రమాణాలను పెంపొందించడం, విద్యార్థుల్లో నైపుణ్యాల వికాసం కల్పించడం, ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ ఇవ్వడం విశ్వవిద్యాలయ ప్రాధాన్య కర్తవ్యమని అన్నారు. భద్రాద్రి జిల్లాకు చెందిన బి.ఎడ్. కళాశాలల ప్రిన్సిపాల్స్ ,అధ్యాపకులు డాక్టర్ ఎన్. శ్రీనివాస్ కు పూలమాలలు వేసి అభినందించారు. విద్యారంగంలో ఆయన విశాల అనుభవం, కృషి విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రతినిధులు విద్యారంగ సమస్యలు, అవసరాలపై కూడా చర్చించారు. కార్యక్రమంలో జిల్లాలోని పలు బి.ఎడ్. కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 100 శాతం వైద్య సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ ద్వారా నమోదు
- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు
- ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి
- వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ను జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు.ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్



తెలిపారు.ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు.జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం,ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి. పరిధిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని, దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు.పారిశుద్ధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు.టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు.డయాగ్నోస్టిక్ హబ్ నిర్వహణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, ప్రతి రోజూ పూర్తి సామర్థ్యంతో టీ-హబ్ పని చేయాలని అన్నారు.పి.హెచ్.సి. పరిధిలో సికిల్ సెల్ అనీమియా క్యారియర్స్ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.కళావతి బాయి, వివిధ ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

### నూతన కమిటీ సభ్యుల నియామకం

ముదిగొండ అక్టోబర్ 10( ప్రజా జ్యోతి)

ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం దూప దీప నైవేద్యం పథకం వర్తింప చేసింది.దీనికి కృతజ్ఞతగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపేరు మీద స్థానిక శ్రీ లక్ష్మీ గణపతి,శ్రీ సత్య సాయి ఆలయం నందు గోత్ర నామాల మీద పూజారి బొర్రా శ్రీనివాస్ రావు ఆరు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు,గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి కి ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం మరియు ఆంజనేయ స్వామి వారి ఆలయం కు నూతనంగా కమిటీ ఏర్పాటు చేశారు,నెల్లూరు గోవింద రావు,గొట్టా వీరయ్య,ముడుసు సీతారాములు,కన్నోజు అప్పారావు,బత్తుల సీతయ్య లను ఈ దేవాలయాల నిర్వహణ కోసం కమిటీ సభ్యులుగా నియమించారు.దూప దీప నైవేద్యం పథకం అమలు కావడానికి కారణమైన జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ ను ఈసందర్భంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో



గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య,మాజీ సొసైట్ చైర్మన్ బత్తుల వెంకట రావు,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు,శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ తుళ్ళూరు జీవన్,సభ్యులు చెన్ను అమ్మయ్య,కాకి వీరభద్రం, పనితి పాపారావు, కర్లపూడి దావీదు,పొట్లపల్లి వెంకటేశ్వర్లు,నెల్లూరు జగ్గయ్య,దమ్మలపాటి కిరణ్,ఏటుకూరి శ్రీను,పిచ్చయ్య,ముప్పరపు నాగయ్య,నవీన్,మల్లెల రామారావు,నీరుకొండ వెంకటేశ్వర్లు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్ష పదవికి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు



మహ్మద్ జావేద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తులను కోరడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తిగలవారు దరఖాస్తు చేయుగలరు.దరఖాస్తుతో పాటు తమ బయోడేటాకాపీని నేడు ఉదయం 10.00 గంటల నుండి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో అందజేయాలని కోరారు. ఆ దరఖాస్తులను ఏ ఐ సి సి అబ్జర్వర్ క్షుణ్ణంగా పరిశీలించి అధ్యక్షుని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.మధ్యాహ్నం 01.00 గంటల నుండి సాయంత్రం 07.00 గంటల వరకు నాయకులకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏ ఐ సి సి అబ్జర్వర్ అందుబాటులో ఉంటారని

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి: ఏఐవైఎఫ్

- కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ వద్ద నిరసనగా మానవహారం
- రాజ్యాంగ మూలాలు కాపాడే బాధ్యత యువత పై ఉంది
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా

కొత్తగూడెం,అక్టోబర్ 0(ప్రజాజ్యోతి):

అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గావాయ్ అడ్వకేట్ రాజేష్ కిషోర్ వేసిన పిల్ పై ప్రసంగిస్తూ కాజురాహు లోని ఆలయ విషయం, భారత పురావస్తు శాఖ (ఆర్కియాజికల్ )సర్వే ఆఫ్ ఇండియా పరిధిలో ఉంటుందని మీరు సుప్రీంకోర్టు గుమ్మం కట్టే బదులు అక్కడికి వెళ్తే బాగుంటుందని సూచించారు. అందుకు ఆగ్రహించిన మతోన్మాది న్యాయవాది రాజేష్ కిషోర్ సనాతన ధర్మం జోలికి వస్తే




ఈ దేశం సహించబోదని నినాదాలు చేస్తూ తన బూటుతో సిజేఐ పై దాడి చేయడానికి ప్రయత్నించగా మార్షల్ అడ్డుకోవడం జరిగిందన్నారు. భారత దేశ న్యాయ చరిత్రలో చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. దళిత జాతికి చెందిన జస్టిస్ గవాయిపై దాడి చేసిన సీనియర్ న్యాయవాది మతోన్మాది రాజేష్ కిషోర్ పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తక్షణమే బహిష్కరించి నాన్బెలబుల్ కేస్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం జస్టిస్ గవాయిపై జరిగిన దాడి మాత్రమే కాదని భారత రాజ్యాంగం పై జరిగిన దాడి అని భావించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యుమ్, ఉపేందర్, బపేష్,చంద్రగిరి ప్రసాద్,రసూల్ పాషా, జావీద్,రణధీర్,కొచ్చెర్ల రాకేష్, ఎస్ కే, నాదీమ్, ఇర్ఫాన్, అజయ్, రవి,చింటూ,నవారాక్, టీంకు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడల్లో రాణించిన త్రివేణి విద్యార్థి

కొత్తగూడెం, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):

త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి జె. చరణ్ కుమార్ డిస్ట్రిక్ స్కూల్ గేమ్స్, పెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం వారు ప్రకాశం స్టేడియం వేదికగా అక్టోబర్ 8, 9 తేదిలలో నిర్వహించిన "డిస్ట్రిక్ స్కూల్ గేమ్స మరియు స్పోర్ట్స్ మీట్ 2025"లో అండర్ 14



సంవత్సరంల కేటగిరిలో వాలీబాల్ ఈవెంట్ నందు రన్నర్ గా నిలిచాడు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగములోను రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య మరియు ఫాతిమా పాల్గొన్నారు..

## శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్య ముఖ్యమే: ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు , ఎస్ఐ సురేష్

పినపాక,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):

నేటి కాలంలో విద్యార్థులు, యువతలో పెరుగుతున్న మానసిక సమస్యలు , తీవ్రమైన ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని యువత మానసిక ఒత్తిడికి లోను కావద్దని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు , ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ సూచించారు. శుక్రవారం వారు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో యువతకు పలు సూచనలు చేశారు. మనిషికి శరీరంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యం అన్నారు. ఇటీవల కాలంలో విద్యార్థులు, యువతను మానసిక సమస్యలు పీడిస్తున్నాయని చదువుల ఒత్తిడిలో విద్యార్థులు, కెరీర్, ఉద్యోగాలు అంటూ యువత తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటు ఆందోళనతో కుంగిపోతున్నారన్నారు. ఆ సమస్యను కుటుంబ సభ్యులకూ చెప్పుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది చాలా బాధాకర విషయం అన్నారు. భారతదేశానికి యువరక్తం ఎంతో అవసరం అన్నారు. ఈతరం ఎదుర్కొంటున్న ఈ పరిస్థితి





అందరినీ ఆందోళనకు గురిచేస్తోందని ఇటువంటి వాటిని ముందుగానే గుర్తిస్తే నివారించవచ్చున్నారు. సమస్యలు ఉంటే స్నేహితులకు గాని తల్లిదండ్రులకు గాని తెలపాలన్నారు దీనివల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని జీవితం చాలా విలువైనదని తెలిపారు.

## జిల్లాస్థాయి క్రీడాపోటీలలో ప్రతిభకనబరిచిన పినపాక జోనల్ జట్టు విద్యార్థులు

పినపాక,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి)

భద్రాద్రికొత్తగూడెం జిల్లాస్థాయి క్రీడాపోటీలు ప్రకాశంస్టేడియంలో ఈ నెల ఎనిమిది, తొమ్మిదోవ తేదీలలో జరిగాయి. ఈ క్రీడా పోటీలలో అండర్-14 బాలుర క్రీడా విభాగంలో పినపాక జోనల్ జట్టు అద్భుత ప్రతిభకనబరిచి తృతీయ స్థానం కైవసం



చేసుకుంది.పినపాక జోనల్ జట్టులో జిల్లాపరిషత్ ఏడూళ్ల బయ్యారం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జట్టువిజయంలో కీలక పాత్ర పోషించారు.బాలుర అండర్-14 ఖోఖో విభాగంలో కూడా తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం.ఈ సందర్భంగా జిల్లాపరిషత్ ఏడూళ్ల బయ్యారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కె తిరుపతి రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న,ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# బీసీలకు రిజర్వేషన్ అమలు వారి అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తుంది

- ప్రాతినిధ్యం ప్రకారం హక్కులు ఉండడం సహజం
- బిజెపి, బిఆర్ఎస్ స్పష్టమైన విధానంతో మద్దతు పలకాలి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

హుజూర్ నగర్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు వారి అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన



సమావేశంలో ఆయన మాట్లాడారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయని గవర్నర్ వెంటనే ఆ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో అన్ని పార్టీలు ఆమోదించిన బిల్లుపై బయట రాజకీయాలు చేయడం తగదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు స్పష్టమైన విధానంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపి ప్రజల అభిప్రాయాలను గౌరవించాలన్నారు.బీసీ కుల గణన ప్రకారం వారికి ఉన్న ప్రాతినిధ్యం ప్రకారం హక్కులు కలిగి ఉండడం సహజం అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం బీసీ కుల గణన జరిపి రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్లు కల్పించడానికి స్వాగతిస్తున్నామని దానికి అన్ని అడ్డంకులు తొలగి దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం జరగాలని చారిత్రకాంశం లాగా మిగిలిపోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రమేష్, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిలిప్పిన్స్‌లో భారీ భూప్రకంపనలు

మొదటిపేజీ తరువాయి..

పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు వచ్చాయి. మిండనావోలోని కోస్టల్ ఏరియాలోనూ వరసగా భూ ప్రకంపనలు చోటుచేసు కున్నాయి. వాటి తీవ్రత రిక్టార్ స్కేలుపై 2.6 మాగ్ని ట్యూడ్, 4.9 మాగ్నిట్యూడ్‌గా



నమోదు అయింది. భూప్రకంపనలకు ముందు 'ది పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్' ఫిలిప్పిన్స్‌కు సునామీ హెచ్చరికలను జారీ చేసింది. 10 అడుగుల మేర అలలు ఎగసిపడే అవకాశం ఉందని తెలిపింది. అయితే, భూప్రకంపనలు రావటంతో సునామీ హెచ్చరికలను ఎత్తివేసింది. ప్రస్తుతం భూప్రకంపనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ వీడియోలో.. భూప్రకంనల కారణంగా రోడ్డుపై ఉన్న వాహనాలు, స్థంభాలపై ఉన్న తీగలు వేగంగా ఊగుతూ ఉన్నాయి. జనం వాహనాలు ముందుకు పోనివ్వకుండా రోడ్డుపైనే నిలిపేశారు. ఫిలిప్పిన్స్‌లో భూప్రకంపనల కారణంగా ఇండోనేషియాలోని తలౌద్ ఐలాండ్స్, నార్త్ సులవేసిలలో మైనర్ సునామీలు వచ్చాయి. మైనార్ సునామీల కారణంగా అలలు 3.5 సెంటీ మీటర్ల నుంచి 17 సెంటీ మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. ఈ విషయాలను ఇండోనేషియా ఎర్త్‌క్వాక్ అండ్ సునామీ సెంటర్ అధికారికంగా వెల్లడించింది.

## అఫ్ఘన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

మొదటిపేజీ తరువాయి..

గట్టి వార్నింగ్ ఇచ్చారు. కాబుల్‌లోని తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులను టార్గెట్ చేస్తూ పాక్ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. అయితే, అఫ్ఘాన్ కేంద్రంగా చేసుకుని తమపై దాడులు చేస్తున్న ఉగ్రవాదుల తీరుతో సహనం నశించి ప్రతి దాడి చేస్తు?న్నామని పాక్ పేర్కొనడం గమనార్హం. పాక్ దాడులపై అఫ్ఘాన్ మంత్రి ముత్తకీ స్పందించారు. 'సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాలపై దాడులు జరిగినట్టు తెలుస్తోంది. పాక్ తప్పు చేస్తోంది. దాదాపు 40 ఏళ్ల తరువాత అఫ్ఘానిస్థాన్‌లో శాంతి నెలకొంది. అభివృద్ధి కనిపిస్తోంది. ఈ సమయంలో మా ధైర్యసాహసాలను పరీక్షించే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ఏం జరుగుతోందో రష్యా, అమెరికా, నాటోలను వెళ్లి అడగొచ్చు. అఫ్ఘాన్‌తో గేమ్స్ వద్దని వారు చెబుతారు' అని ముత్తకీ వార్నింగ్ ఇచ్చారు. సీమాంతర ఉగ్రవాదం అంశంలో గత కొన్ని నెలలుగా పాక్, అఫ్ఘానిస్థాన్ మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో తాలిబన్ ప్రభుత్వం భారత్‌కు దౌత్య బంధాలు మెరుగు పరుచుకునేందుకు ప్రయత్నించడం పాక్‌కు కంటగింపుగా మారింది. ఈ క్రమంలోనే సీమాంతర దాడులకు దిగొద్దంటూ పాక్‌ను అఫ్ఘాన్ మంత్రి హెచ్చరించారు. ఇలాంటి చర్యలతో సమస్యలు పరిష్కారం కావని హెచ్చరించారు. ఇక అఫ్ఘానిస్థాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యానికి తాము పూర్తి మద్దతు ఇస్తామని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ముత్తకీకి భరోసా ఇచ్చారు.



# బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆటంకం కల్పిస్తున్న కేంద్రం

### కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి: మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ, అక్టోబర్ 10,( ప్రజాజ్యోతి ): బీసీ రిజర్వేషన్ అమలులో కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురు ద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు.42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తుచేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు.గవర్నర్ రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండకుండా ఉండేదన్నారు.కులగణన



చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందన్నారు. బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందనిఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా తమ అనుకూలంగా ఉంటే జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేశారని, ప్రజాప్రతినిధుల చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజాప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు.బీసీ రిజర్వేషన్లుఅడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి ముంగిట అనేక అవకాశాలు ఉన్నాయని, దానిలో ప్రధానంగా సుప్రీంకోర్టుకు వెళ్లడమా,కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడమా,పాత రిజర్వేషన్ పద్ధతిన ఎన్నికల కు వెళ్లడమా లేకపోతే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమా అనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికోసం ప్రజా ఉద్యమాలునిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవర్ధన,కోటిరెడ్డి,అరుణ, నాగేందర్,చారి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతం దాటొద్దని తీర్పు ఉంది. 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ డొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల



అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. అలాగే బిజెపి నయవంతచక రాజకీయాలను ఎండగట్టాల్సి ఉందన్నారు.

## డీజీపీ ఎదుట మావోయిస్టుల లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి..

అలియాస్ సోనీ (ఛత్తీస్‌గఢ్) మావోయిస్టు పార్టీ నుంచి బయటికొచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై.. అదే



ఏడాది అజ్ఞాతంలోకి వెళ్లారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీపీ వివరాలు వెల్లడించారు. పిడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి 35 ఏళ్లపాటు వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపును అందుకుని.. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగరం మండలం తాటికాయల గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకటరాజు(45).. 11 ఏళ్ల వయసులోనే విప్లవగీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరారు. 1993లో నర్సంపేట దళంలో రిక్రూట్ అయి రాష్ట్రస్థాయి కమిటీలో వివిధ హోదాల్లో పనిచేశారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపును అందుకుని అతని భార్య తోడెం గంగతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇటీవల కాలంలో 403 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారని డీజీపీ తెలిపారు.

# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్



మొదటిపేజీ తరువాయి..

జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ



లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు.ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.

# సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్టేక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

## శబరిమల బంగారం మాయం ఘటన

### దృష్టి మరల్చేందుకు సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు

### కేంద్రమంత్రి సురేశ్ గోపి సంచలన వ్యాఖ్యలు

తిరువనంతపురం,అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): కేరళలోని శబరిమల ఆలయంలోని బంగారు విగ్రహాల తాపడం బరువు తగ్గడంఇటీవల వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ ఘటనపై నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పాలక్కడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సురేష్ గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఎదురైన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ ఆరోపణలు చేశారు. శబరిమల బంగారు సమస్య నుంచి దృష్టిని మరల్చేందుకు ఇద్దరు సినీ నటులను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఆ నటుల పేర్లను ఆయన ప్రస్తావించలేదు. శబరిమల బంగారు కవచాలకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లు ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయన్నారు. కేంద్రమంత్రిగా దీనిపై తాను ఇంతకుమించి వ్యాఖ్యానించలేనన్నారు. ఇలాంటి ఘటనలు సాధారణమేనన్నారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే సంఘటనలు జరిగినప్పుడు.. ప్రముఖులే లక్ష్యంగా పోలీసులు చర్యలు తీసుకోవడం మామూలే అన్నారు. ఇలాంటివి మరిన్ని చూడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి ఆ నటుల పేర్లు చెప్పనప్పటికీ.. భూటాన్ నుంచి లగ్జరీ కార్లను అక్రమంగా దిగుమతి చేసుకున్నారన్న కేసులో ఇటీవల పలువురి నటుల ఇళ్లల్లో కస్టమ్స్ అధికారులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఆఫీసుతో పాటు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్, అమిత్ చకల్‌కల్ ఇళ్ల పైనా ఈ దాడులు జరిగాయి. దీంతో వీరిని ఉద్దేశించే సురేష్ గోపి తాజా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967